VISALAANDHRA VIJAYAWADA Phone No 276

4 పేజీలు ఒక అణా రిజిష్టరు నెం ▲ 193

700230

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: మంగళవారం జూన్ 26, 1956 ★ సంచిక 73

ఐక్య కేరళకమ్యూనిస్టుకమిటీ నిర్మాణం

కార్యదర్శిగా శ్రీ అచ్యుతమీనన్ ఎన్నిక

త్రిశూర్, జూన్ 25

మలబార్, తిరువాన్కూర్ - కొచ్చిన్ ప్రాంతాల్లోని కమ్యూనిస్టు ఉద్యమాలను సంఘటితం చేయడానికి ఇక్కడ మూడు రోజులుగా జరిగిన కేరళ కమ్యూనిస్టు మహాసభ నిర్ణయించింది.

మహాసభలో 52 మంది సభ్యులతో కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ ఎన్నుకొన్నారు. కమిటీ కార్యదర్శిగా శ్రీ అచ్యుతమీనన్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఈ నాంబిల్లుపై ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం చర్చ

కర్నూలు, జూన్ 25

ఈనాంబిల్లును గురించి చర్చించడానికిగాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఆగస్టు మొదటి వారంలో సమావేశమౌతుందని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు తెలియజేస్తున్నారు. (వి వి.)

ఉచితవిద్యవిషయంలో ముఖ్యమంత్రిమాటతప్పడం అన్యాయం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి విమర్శ

ఆడినమాట నిలుపుకుని ప్రభుత్వ గౌరవం కాపాడవలసిందని విజ్ఞప్తి

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, జూన్ 25

ఈ సంవత్సరం నుంచి మూడవఫారం వరకూ ఉచిత విద్యాబోధకు ఏర్పాటు చేస్తామని శాసనసభలోనూ, కాంగ్రెసు శాసన సభ్యుల సమావేశంలోనూ వాగ్దానంచేసి తుదకు మాటతప్పినందుకు ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి గారిని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నేడు నిశితంగా విమర్శించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు

ఇప్పుడు డబ్బు లేనందువల్ల మొదటి ఫారంవరకు మాత్రమే ఈ ఏటికి ఉచితవిద్య గరుపుతామని గోపాలరెడ్డిగారంటున్నారు స్థానిక సంస్థల ఆదాయాలను తగ్గించే రెండు చట్టాలను చేశాం. మూడవ ఫారం వరకూ ఉచిత విద్యాబోధనకోసం ఎక్కువ ధనంకావాలి కాబట్టి స్థానిక సంస్థల ఆదాయాన్ని ఈ విధంగా పరిమితం చేస్తున్నామని శాసనసభలో గోపాలరెడ్డిగారు సమాధానం ఇవ్వగా అంతానికి అంగీకరించాం అలాంటిది ఆయన ఆడినమాటతప్పి, ఇప్పుడు ఉచితవిద్య మొదటిఫారంవరకే అనడం అన్యాయం. మాట తిరగడం మంచిది కాదు. ప్రభుత్వం తరపున చేసిన వాగ్దానాన్ని నిలబెట్టి ప్రభుత్వగౌరవాన్ని కాపాడవలసిందని నేను ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను

చెకర్స్ భవనంలో నెహ్రూ - ఈడెన్ చర్చలు

సైప్రస్‌పై జరిగివుంటాయని ఊహ

లండన్, జూన్ 24

భారత ప్రధాని నెహ్రూ, బ్రిటిష్ ప్రధాని ఈడెన్‌ని నేడు చెకర్స్ భవనంలో కలుసుకున్నపుడు వారిరువురూ సైప్రస్ సమస్యనుగూర్చి చర్చించివుంటారని భావించబడుతోంది లండన్ వచ్చేటపుడు దారిలో ఏథెన్స్‌లో గ్రీక్ ప్రధానితో కూడ జరిపిన చర్చలనుగురించి, నెహ్రూ ఈడెన్‌కి తెలియపరచి వుంటారని కూడా భావిస్తున్నారు.

సైప్రస్ సమస్య పరిష్కారానికి బ్రిటన్ ఈ వారంలో ఒక కొత్త పథకాన్ని ప్రకటిస్తుందని తెలుస్తోంది ఈ పథకం గురించి కొన్ని వివరాలు బయటపడ్డాయి. వాటి సారాంశం ఇది

సైప్రస్ ప్రజలు కూడ ఎవరిచేత పాలించబడేదీ నిర్ణయించుకోవడానికి ఒకతేదీ నిర్ణయించబడుతుంది బహుశా ఈ తేదీ 10-15 సంవత్సరాల తర్వాత వుండవచ్చునని పరిశీలకుల అభిప్రాయం.

సైప్రస్‌కు కొంత స్వపరిపాలనాధికారం ఇచ్చేటందుకై బ్రిటిష్ న్యాయమూర్తి లార్డ్ రాడ్‌క్లిఫ్ చేత ఒక రాజ్యాంగం తయారు చేయిస్తారు.

సైప్రస్‌లోని టర్కిష్ ప్రజల హక్కులను కాపాడ్డానికి, టర్కీ పరిపాలనల రక్షణకు ఏర్పాట్లు చేయబడతాయి.

ఈనూతనపథకం అమలుజరిపేలోగా హింసాకాండ ఆగిపోవాలి.

సమావేశమైనపుడు ఈ విషయం గూర్చి మాట్లాడతామని అన్నారు ఫలానా తేదీలోగా బ్రిటిష్ తన స్థావరాలను వదిలిపెట్టాలని సూచిస్తారా అని అడగ్గా, అది ఉభయుల ఆమోదయోగ్యంపై ఆధారపడుతుందన్నారు.

లంక తమిళులు 30 మంది విమానాశ్రయం గేటుబద్దలుకొట్టి, లండారనాయకేను నిరసించే నినాదాలుగల అట్టలను ప్రదర్శించారు. ఈప్రదర్శనాలదృష్ట్యా, ఆయన కానను మరొకప్రక్క గేటుగుండా తీసుకువెళ్ళారు

కోయంబత్తూరు స్పిన్నింగ్ వీవింగ్ మిల్లు కార్మికులు శనివారంనాడు హఠాత్తుగా సమ్మెచేసి, మధ్యాహ్నం విరమించారు.

బాగ్దాద్ కూటమిపై షెపిలోవ్ విమర్శ

సిరియా అధ్యక్షుడిచ్చిన విందులో

డమాస్కస్, జూన్ 24

సిరియా అధ్యక్షుడు షుక్రీఎల్ కువాట్లీ తన గౌరవార్థంచేసిన విందులో సోవియట్ విదేశాంగ మంత్రి షెపిలోవ్ మాట్లాడుతూ, బాగ్దాద్ కూటమిని నిశితంగా విమర్శించారు

సామ్రాజ్యవాదం నశించిందనీ దాని రక్షకులు గ్రహించినపుడు, వారు తమ ప్రాబల్యాన్ని కాపాడుకోవందుకై బాగ్దాద్ కూటమిలాంటి దురాక్రమణ పూరిత సైనిక సంఘాలను సృష్టించారు అని షెపిలోవ్ అన్నారు

"బాగ్దాద్ కూటమిలో సిరియాను చేర్చాలనడానికి చాలా ఒత్తిడి జరిగింది. దానివల్ల సిరియా చాల బాధపడింది. అయితే స్వాతంత్ర్యాన్ని చవిచూచిన ప్రజల్ని సామ్రాజ్యవాద బానిసత్వంలోకి దింపడం సాధ్యంకాదు" అని షెపిలోవ్ అన్నారు.

"సైనిక స్థావరాలుగాని, మరేమి కావలసిలుగాని సోవియట్‌కి అవసరం లేదని షెపిలోవ్ మళ్ళీ చెప్పారు అరబ్ దేశాలలో మిలిటరీ కల్పించడం కాని, అరబ్ దేశాలకు పాశ్చాత్య రాజ్యాలకు మధ్య శత్రుత్వం రెచ్చగొట్టడం కాని తమ ఉద్దేశ్యం కాదని అన్నారు.

మాస్కోనుంచి న్యూయార్క్‌కు ఆగకుండా వెళ్లే విమానం

సోవియట్‌లో తయారవుతున్నట్లు వెల్లడి

మాస్కో, జూన్ 24

180 మంది ప్రయాణీకులు కూర్చోడానికి వీలుగా సోవియట్‌లో ఇప్పుడు నిర్మించబడుతున్న జెట్ విమానం మాస్కో నుంచి న్యూయార్క్‌కి దారిలో ఎక్కడా ఆగకుండా వెళ్ళగలదనుతుందని నికిటా క్రుశ్చేవ్ తెలియజేశారు.

జెట్ విమానాలను నిర్మించడంలో సుప్రసిద్ధుడైన ఆండ్రీ టుపోలోవ్ ఈ సరికొత్త విమానాన్ని కూడా నిర్మిస్తున్నాడు ఈ విమానానికి నాలుగు జెట్స్ వుంటాయి

సోవియట్ విమానదళం దినోత్సవం సందర్భంలో జరిగిన విందుసందర్భంలో క్రుశ్చేవ్ విలేఖరులతో మాట్లాడుతూ, ఈ సరికొత్త జెట్ విమానం సోవియట్ పసిఫిక్ రేవు అయిన వ్లాడివాస్టక్‌కి కూడా నిరాటంకంగా వెళ్ళిపోగలదన్నారు

అణుశక్తితో ఎగిరే విమానాలను తయారుచేస్తున్నారా అని అడగ్గా, "అలాంటిది తయారుచేస్తాం అది ఇంజనీర్లపై ఆధారపడివుంటుంది తయారైనపుడు దాన్ని మీకు చూపిస్తాం" అని క్రుశ్చేవ్ జవాబు చెప్పారు

ఇప్పటివరకు తయారైవున్న జెట్ విమానాలు ఈ సంవత్సరాంతంలోగా ప్రాగ్, స్టాక్‌హోమ్‌లకు ప్రయాణాలు ప్రారంభిస్తాయని క్రుశ్చేవ్ వెల్లడించారు

అరువు పద్ధతిపై స్త్రీలకు కుట్టు మిషన్లు

చిన్నపరిశ్రమల సంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 24

భారత ప్రభుత్వం స్థాపించిన చిన్న పరిశ్రమలసంస్థ చిన్న ఆదాయాలవారి స్త్రీలకు అరువు పద్ధతిమీదచిన్న కుట్టుమిషన్లను ఇవ్వడానికై ప్రణాళికను తయారు చేసింది.

మొదట ఇరవైమంది విశాఖపేంద్రాలలో ప్రారంభిస్తారు. స్త్రీల సహకారసంస్థలకు, స్త్రీల శిక్షణాసంస్థలకూ కూడ వీనినిస్తారు

రష్యావిమానప్రదర్శనం

బ్రిటిష్, అమెరికన్ విమాన శాఖాధిపతుల ఎదుట ఇదివరకెక్కడా చూడని కొత్తరకం జెట్ యుద్ధ విమాన విన్యాసం

మాస్కో, జూన్ 24

పశ్చిమ రాజ్యాల విమానశాఖల అధిపతులు పలువురిలో సోవియట్ నేడు తన విమానబలాన్ని ప్రదర్శించింది. ఈ విమాన ప్రదర్శనం మాస్కో సమీపంలో ఉన్న తుషినో సైనిక విమానాశ్రయంలో జరిగింది.

రెక్కలులేకుండా, ముక్కోణాకారంలోఉన్న జెట్ యుద్ధ విమానాలు మాదు ఈ ప్రదర్శనంలో పాల్గొన్నాయి. ఇటువంటి వాటిని సోవియట్‌లోగాని, మరెక్కడగాని ఇంతవరకెవ్వరూ చూడలేదు.

టూర్పెడో ఆకారంలో నూ, రూదులు, బాణాల ఆకారంలోనూ ఉన్న పరిశోధిత రకపు విమానాలు ఎన్నో ఈ ప్రదర్శనంలో పాల్గొన్నాయి.

ఈ ప్రదర్శనకు ప్రారంభ మరియు ముగింపు కొంత వర్ణనలనీనా, కొంత నేపథ్యసంగీతాలు విన్పించాయి, కాని ఎంతో కాస్త్రీయం.

సోవియట్‌లోని పదహారు రిపబ్లిక్కుల పతాకాలనూ, "సోవియట్ కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్" అనే నినాద పతాకాన్ని ధరించి ఒక విమాన శ్రేణి మొదట ఎగిరింది. ఆ తరువాత క్లయిడర్ విమానాల విన్యాసాలు జరిగాయి

తరువాత విమానాలను చిత్రవిచిత్ర రీతుల్లో నడపడం ప్రదర్శించారు సంక్లిష్ట మార్పులు కల్పించిన ఈ ప్రదర్శనంలో స్త్రీ పైలటులు కూడా కొందరు పాల్గొన్నారు

ఇది పూర్తిగానే రకరకాల హెలికాప్టర్ విమానాలు రంగంలోకి వచ్చాయి.

అపిమ్మట విమానాల్లోంచి సామాన్యంగా గాలిగుమ్మటాలతోదూకడం ప్రదర్శించారు.

జాలరు ఇంజన్లుగల కొత్తరకపు విమానం ఒకటి ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నది

చిట్టచివరను సోవియట్ జెట్ యుద్ధ విమానాలూ, బాంబర్లూ రంగంలోకి వచ్చాయి

ముక్కోణాకారంలోని సరికొత్త రకపు విమానాలు చాలా కిందనుంచి ఎగిరేటికి, మరే అంతానికీ లేనంత వేగధ్వనులు చెలరేగాయి.

బ్రిటిష్ విమానశాఖ కార్యదర్శి వైగిల్ బర్చ్, అమెరికా యుద్ధవిమాన శాఖ అధ్యక్షుడు జనరల్ నాథాన్ ట్వైనింగ్, ఈ ప్రదర్శనలకు ప్రత్యేకంగా ఆహ్వానితులయిన వారిలో ఉన్నారు.

సోవియట్ ప్రభుత్వ, కమ్యూనిస్టు పార్టీల నాయకులూ, కొందు లక్షలకు పైగా సోవియట్ ప్రజలూ ఈ ప్రదర్శనాలను తిలకించారు.

గంటన్నరసేపు సాగిన ఈ ప్రదర్శనానంతరం బ్రిటిష్, అమెరికన్ ప్రముఖుల విలేఖరులతో మాట్లాడుతూ ఈ ప్రదర్శనం తమకు చాల తిన్నయితదని అన్నారు.

ఈజిప్ట్ అధ్యక్షుడుగా నాజర్ ఎన్నిక

కైరో, జూన్ 25

ఈజిప్ట్ ప్రస్తుత ప్రధాని నాజర్ అత్యధిక మెజారిటీతో ఈజిప్టుకి ప్రథమ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

అధ్యక్ష ఎన్నికలో నాజర్ ఒక్కరే అభ్యర్థి అయితే ఆయన అధ్యక్షుడుగా వుండాలా కూడదా అన్న విషయంలో ఓటరు తమ అభిప్రాయాన్ని ప్రకటించవలసివుంది.

ఈ అభిప్రాయ ప్రకటనలో నాజర్‌కి 4,505,992 ఓట్లు వచ్చాయి. నూతన రాజ్యాంగానికి అనుకూలంగాకూడా ప్రజలు ఓటువేశారు. 4,425,211 మంది తమ అనుకూలతను ప్రకటించారు ఈ రాజ్యాంగాన్ని గత జనవరిలో విప్లవసమితి ఆమోదించింది.

ఫరూక్‌రాజు పదవీ భ్రష్టుడైన పుట్టినుంచి ఈజిప్ట్‌నిపాలించినతన విప్లవ సమితి శనివారంనాడు రద్దయింది.

ఫరూక్ పదవీ భ్రష్టుడైన తేదీ అవగా జూలై 26 న ఈజిప్ట్ అధ్యక్షుడుగా నాజర్ ప్రమాణ స్వీకారం చేస్తారు.

కాశ్మీర్‌లో ఖనిజసంపద

శ్రీనగర్, జూన్ 24

కనుల పరిశోధనకు సంబంధించిన భారత సమాచారశాఖాలయం న్యూఢిల్లీ దానిని వచ్చే నెలలో శ్రీనగర్‌లో నెలకొల్పదలచామని భారత సమాజ సంపదల, శాస్త్రీయ పరిశోధనాశాఖల మంత్రి శ్రీ కె డి మాళవీయా ఇక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

శ్రీనగర్‌లో కార్యాలయం వుండటం మూలంగా కాశ్మీర్‌లో ఖనిజసంపదగల ప్రాంతాలను త్వరితగతిని శోధన చేయించేందుకు అవకాశం వుంటుందని ఆయన నన్నారు.

కాశ్మీర్ రాష్ట్రంలో వివిధరకాల ఖనిజాలు తగినంతగా లభ్యంకాగలవని నిపుణులు అభిప్రాయపడుతున్నారని కూడా ఆయన చెప్పారు. అయితే ఎంతవుంది? ఎలాటి రకం లభ్యంకాగలదనే విషయం తెలుసుకున్న తరువాతనే త్రవ్వకం కార్యక్రమం ప్రారంభం కాగలదన్నారు. లడక్ లాంటి ఎత్తైన పర్వతప్రాంతాలను కూడా సర్వే చేయించవలసి వుంటుందని ఆయన నన్నారు.

లంకకు రిపబ్లిక్ హోదా

తమ ప్రభుత్వ ఉద్దేశం గురించి లండన్ చేరినవెంటనే శ్రీ బండారనాయకే ప్రకటన

లండన్, జూన్ 24

లంకను రిపబ్లిక్‌గా ప్రకటించాలని తమ ప్రభుత్వం ఉద్దేశిస్తోందని, లంక ప్రధాని బండారనాయకే నేడిక్కడికి రాగానే విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ చెప్పారు. లంక కామన్వెల్త్‌లో వుండాలని కూడా కాముకోరుతున్నామన్నారు.

"మా సర్వస్వతంత్రాన్ని కాపాడుకుంటూ, ప్రపంచశాంతి స్నేహాల కోసం పరస్పరం సహకారం చేసుకుంటూ, కామన్వెల్త్‌లో ఎందుకుండకూడదో కాము తెలియడంలేదు" అని ఆయన అన్నారు.

లంక ఎప్పుడు రిపబ్లిక్ అవుతుంది అని అడగ్గా "బహుశా ఒక ఏడాదిలో కావచ్చు, రెండేండ్లలో కావచ్చు" అని అన్నారు

"లంకను రిపబ్లిక్‌గా ప్రకటించడానికి రాజ్యాంగాన్ని మార్చాలి మా దేశంలో మమ్మల్నెదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించిన పిమ్మట ఈ విషయాన్ని తీసుకుంటాం. ఈ మాటనే కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశంలో చెబుతాను" అని ఆయన తెలిపారు.

లంకలో బ్రిటిష్ కాకా విమాన స్థావరాలను రద్దుచేయాలని పట్టుబట్టకూడా అని ప్రశ్నించగా, అజజాల పెద్దగాధ అనిఅన్నారు మాకూలంగా మనం ఎగిరివున్నరీతిలో లంకలో, స్థావరాలంటూలేవన్నారు. అయితే, మరొకదేశం నేవలు లంకలో వుండటాన్ని కాము సహించలేమన్నారు

బ్రిటిష్, లంక ప్రభుత్వాలకు ఈ విషయమై చర్చలు జరిగినట్లయితే, సమగ్రపూర్వకమైన మీమాంసకాన్ని పాటించగలమని ఆశిస్తున్నామన్నారు

"స్థావరాలుండకూడదనే అభిప్రాయం మా విదేశాంగ నీతికి అనుగుణమైనట్టిది గత ప్రభుత్వంకూడా ఈ విషయం అంగీకరించింది. రాజ్యాంగసవరణలకు లంకదూరంగా వుండాలనేఅభిప్రాయాన్ని ఇదివరకటి ప్రభుత్వం కూడా ఆమోదించింది"అని అన్నారు

కామన్వెల్త్‌లో లంకవున్నట్లయితే బ్రిటన్‌తో రక్షణ సంబంధాలు ఏకూపంలో వుంటాయి అని ప్రశ్నించగా, "ఆ విషయాన్ని వివరంగా నేనిపుడు చర్చించదలచుకోలేదు సమయం వచ్చినపుడు దాన్నిగురించి ఆలోచిస్తాం. బ్రిటన్‌తోగాని, ఇతర దేశాలతోగాని మా సంబంధాలు నిరాక్రమణ సంఘాల రూపంలోనూ, పరస్పర సహకార సంఘాల రూపంలోనూ వుంటాయని అనుకుంటున్నాను" అని అన్నారు

లంకలో భాషా సమస్యను గురించి ప్రశ్నించగా, తమ దేశంలో మాటికి 68 మంది సింహళ భాషను మాట్లాడతారని, గత 2500 సంవత్సరాలుగా ఇదేపరిస్థితి వుందని అన్నారు కాము స్వాతంత్ర్యం సంపాదించుకున్నందున తమ భాషనే అధికారభాషగా చేయాలని అభిప్రాయపడ్డామన్నారు తమిళం ఉపయోగాన్ని అరికట్టే ఉద్దేశ్యం లేదన్నారు.

లంకలో బ్రిటిష్‌స్థావరాల గురించి కామన్వెల్త్ ప్రధానమంత్రుల సమావేశంలో ప్రస్తావించబోతరం లేదని, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులతో చేరే

సోషలిస్టు, పురోగామి శక్తులమధ్య సహకారానికి పునాది

యుగోస్లావ్ - సోవియట్ ఒప్పందాల ప్రాముఖ్యతగురించి మార్షల్ టిటోవివరణ

బెల్‌గ్రేడ్, జూన్ 24

మాస్కోలో జరిగిన సోవియట్ యుగోస్లావియా చర్చలకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత వుందని, అవి కమ్యూనిస్టులు, సోషలిస్టులు, ఇతర పురోగామి శక్తుల మధ్య ప్రపంచవ్యాప్త సహకారానికి దారితీయవచ్చునని మార్షల్ టిటో పేర్కొన్నారు.

సోవియట్ యూనియన్‌ని వదలిపెట్టే సందర్భంలో వొరోషిలోవ్, బుల్గానిన్, క్రుశ్చేవ్‌లకు మార్షల్ టిటో, సందేశాలు పంపుతూ పై విధంగా తెలిపారు క్రుశ్చేవ్‌కి పంపిన సందేశంలో టిటో ఇలా అన్నారు

"మన ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య కార్మికోద్యమాల మధ్య, సంబంధాలు కొనసాగించాలని మనం చేసుకున్న నిర్ణయం చాల ముఖ్యమైనదని నేను మీకు గుర్తు చేయదలచాను. ఈ నిర్ణయం ప్రపంచమంతంటా సోషలిస్టు పురోగామి ఉద్యమాల మధ్య సన్నిహిత సహకారానికి పునాది నిర్మిస్తుంది"

సోవియట్ యుగోస్లావ్ చర్చలలో అంతర్జాతీయ పరిస్థితులపై ఏకాభిప్రాయం వ్యక్తమైనందుకు టిటో హర్షం వెలిబుచ్చారు ఉభయదేశాల మధ్య గాఢ స్నేహాన్ని, సహకారాన్ని సంపాదించాలని ఇరుపక్షాలు కలిబుచ్చిన వాంఛను స్వాగతించారు

"గత ఏడాదిగా మన దేశాల మధ్య నెలకొన్న సంబంధాలు ఒకే రాతి పోకడలిం లక్ష్యం కొరకు కృషిచేసే, మన ప్రజల మైత్రీ భావాలను ధృవపరుస్తున్నాయి" అని అన్నారు.

సోవియట్ ప్రజల విజయాలలో, యుగోస్లావ్ ప్రజలపట్ల వారు చూపిన ఆదరణలో తాము కొప్పు ఆసక్తి కనబరిచామని బుల్గానిన్, వొరోషిలోవ్‌లకు పంపిన సందేశాలలో టిటో తెలిపారు సోవియట్ ప్రజలు తమ సౌభాగ్యాన్ని ఇతర దేశాలతో సహకారాన్ని శాంతిని, అభివృద్ధి చేసుకోడానికి కృతనిశ్చయులైవున్నారని మాకు నమ్మకం కలిగింది అని అన్నారు

10 మంది సభ్యులతో వచ్చిన ప్రతినిధి వర్గానికి ఈయన నాయకుడు. సోవియట్ ప్రభుత్వం వీరి గౌరవార్థం నేడు పెద్ద విందు జరిపింది. ఈ విందులో మాట్లాడుతూ అమెరికన్ వైమానిక దళాధిపతి వైవిధ్యంగా చెప్పారు

ఈ విందులో అమెరికా పట్ల ప్రదర్శితమైన స్నేహపూర్వకం ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇంతవరకూ కనివిని ఎరుగని రీతిలో వుందని చూచినవారు అంటున్నారు

అమెరికన్ విమాన దళాధిపతికి మాస్కోలో విందు

మాస్కో, జూన్ 24

అమెరికా 1945లో తన సాయుధ సైన్యాలను తగ్గించుకుందని, ప్రపంచవ్యాపిత ఆయుధ కింట్రోలు అమలు జరిగే కరకూ, మళ్ళీ అపని చేయదని అమెరికన్ వైమానిక దళాధిపతి జనరల్ నాథాన్ ట్వైనింగ్ నేడిక్కడ ప్రకటించారు.

రమ్యమైన విమాన ప్రదర్శనాన్ని తిలకించడానికి అమెరికా నుంచి తయారైనపుడు దాన్ని మీకు చూపిస్తాం" అని క్రుశ్చేవ్ జవాబు చెప్పారు

ఇప్పటివరకు తయారైవున్న జెట్ విమానాలు ఈ సంవత్సరాంతంలోగా ప్రాగ్, స్టాక్‌హోమ్‌లకు ప్రయాణాలు ప్రారంభిస్తాయని క్రుశ్చేవ్ వెల్లడించారు

కామన్వెల్త్ ప్రధానుల వచ్చే సమావేశం

ఢిల్లీలో జరగాలని సూచన

లండన్, జూన్ 24

వచ్చే కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం ఢిల్లీలో జరగాలనే సూచన ఇక్కడ వినబడుతున్నది ఇంతవరకు కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశాలు లండన్‌లోనే జరుగుతున్నాయి

ఇతర రాజధానులలో కూడా ఈ సమావేశాలు జరగాలనే సూచనకు బలం చేకూరుతున్నట్లు తెలుస్తోంది

కైరో పురం కొలంబోలో విదేశాంగ మంత్రుల సమావేశం జరపాలనే సూచనకూడా వుందట

న్యూఢిల్లీ, జూన్ 23

ఈ యేడు మార్చిలో కేంద్ర బడ్జెటు రహస్యాలు ముందుగా బయటపడటానికి కారకులైన జాకోబ్, చాందా, లాల్, హీరాలాల్జీ, మోతీబాయి, ఆళాబాయిపటేల్, మోవాన్ కుందన్, ఎ యల్ - సెహ్రాలను ఢిల్లీ పోలీసులు అరెస్టుచేసి కేసు పెట్టారు వీరిలో సెహ్రాను అప్రూవర్‌గా తీసుకున్నారు.

రామ్‌ప్రసాద్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, హైద్రాబాద్.

ఓవర్సీర్ కోర్సు

ప్రావీణ్యతకు, దరఖాస్తు పారమరకు ఒక రూపాయి మనియార్డరు ద్వారా డైరెక్టర్ రామ్ ప్రసాద్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, 601, జూబిలీహిల్స్ హైద్రాబాద్ - 4"కు పంపవలెను ఇవి రామ్ ప్రసాద్ ఫ్రీమెడ్ గాంధీనగర్ విజయవాడ - 2 లో కూడా లభించగలవు

కాలేజి ప్రారంభము 9 7-56.

ఎ. ఎమ్. వి ప్రసాదరావు.

బి ఇ ఆనర్స్, ఎ ఎమ్ ఐ ఇ (ఇండియా) డైరెక్టర్

1956 జూన్ 26 మంగళవారం
దుర్ముఖినామ సంవత్సర
జ్యేష్ఠ - బహుళ
తదియ రా. 6-53
శ్రవణం పూర్తి

విశాలాంధ్ర

మంగళవారం 26-6-56

నూతన అవకాశాలు

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో తన రష్యా పర్యటనానంతరం పోవియట్ నాయకులతో పిన్లోలు సందేశం పంపుతూ ఇలా అన్నారు:

"మనఉభయ దేశాల కమ్యూనిస్టుపార్టీలమధ్య సంబంధాలను పెంపుచేసుకోవాలన్న, మనసంయుక్తనిర్ణయానికి నేనుప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్నాను... ప్రపంచ వ్యాపితంగా సోషలిస్టు ఉద్యమాలకు, తదితర అభ్యుదయకర ఉద్యమాలకు మధ్య ప్రత్యక్ష సహకారం ఏర్పడేందుకు, ఇది ప్రాతిపదిక కాగలదు"

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన ఒక కొత్త చారిత్రక సత్యాన్ని మార్షల్ టిటో వాక్యాలు తెలియజేస్తున్నాయి సోషలిజం ఈనాడొక ప్రపంచ వ్యాపిత శక్తి ఐంది. సోషలిస్టు ప్రపంచంలో నూరుకోట్ల ప్రజలు జీవిస్తున్నారు ఏవిధమైన ఆర్థిక దోపిడీ ఇచ్చట లేదు దారిద్ర్యం, నిరుద్యోగ సమస్యలు పరిమళించబడినాయి. సమిష్టి కృషి ద్వారా దేశ పారిశ్రామిక సంపదను పెంపుచేసుకుంటూ సోషలిస్టు ప్రపంచంలోని ప్రజానీకం వర్గరహిత సమాజం వైపు పురోగమిస్తున్నారు.

పెట్టుబడిదారీ ప్రపంచంలో, దారిద్ర్యంతో, ఆకలిబాధతో, నిరుద్యోగంతో కుమిలిపోయే ప్రజానీకానికి సోషలిజం ఒక ఆశాజ్యోతి ఐంది పెట్టుబడిదారీ, దేశాలలో సోషలిస్టు భావాలు వివిధ వర్గాలలో విస్తృతంగా వ్యాపిస్తున్నాయి. పెట్టుబడిదారీ సోషలిస్టు ఆర్థిక విధానాల మధ్య జరిగే శాంతియుత పోటీలో, పెట్టుబడిదారీ విధానం ఓడిపోయి, సోషలిస్టు విధానం జయప్రదంకాగలదని, సామ్రాజ్యవాదవర్గాలు సైతం గ్రహిస్తున్నాయి

ఇట్టి శాంతియుత పరిణామాన్ని నిరోధించేందుకే సామ్రాజ్య వాదులు యుద్ధ వాతావరణాన్ని సృష్టించి, సైనిక కూటములను ఏర్పరచి, ప్రపంచాన్ని మరొక మారణ హోమంలోకి దించాలని యత్నిస్తున్నారు.

ఈ విపత్తును ఎదిరించి, వివిధ ఆర్థిక విధానాల మధ్య, శాంతియుత పోటీ జరుగునట్లు చూడటం ప్రపంచ వ్యాపితంగా, కమ్యూనిస్టు, సోషలిస్టు, తదితర అభ్యుదయకర శక్తుల తక్షణ కర్తవ్యం. మానవత్వాన్ని ప్రేమించే వారందరూ, ఇతర సిద్ధాంత విభేదాలను, పక్కకు నెట్టి, ఇందుకు పూనుకోవలసి ఉంటుంది. ప్రపంచ శాంతిని, బహుజన హితాన్ని వాంఛించే మత విశ్వాసపరులు సైతం ఈ మహాకార్య సాధనలో స్థానమున్నది.

సోషలిస్టు లక్ష్యాన్ని అంగీకరించే, కమ్యూనిస్టు సోషలిస్టు పార్టీల మధ్య ఐక్యత ఇట్టి మహాకార్యసాధనకు పునాది ఇట్టి ఐక్యతకు అవసరమైన ప్రాతిపదికలను సోవియట్ యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీల సంయుక్త ప్రకటన స్పష్టం చేసింది.

ఆ ప్రకటనలో వారిలా అన్నారు "ఉభయ దేశాలలో సోషలిస్టు అభివృద్ధి మార్గాలపై సమగ్ర పరిశీలన జరపడంద్వారా, ఉభయ పార్టీల మధ్య సహకారం పెంపొందుతుంది. ఒకరి అభిప్రాయాలను మరొకరిపై రుద్ద ప్రయత్నించడం ఉభయపక్షాలకు నచ్చదు."

సంపూర్ణ స్వాతంత్ర్యం, సమానత్వం, స్నేహపూర్వక విమర్శ-అనే దృఢమైన ప్రాతిపదికపై సోవియట్ యుగోస్లావియా పార్టీల ఐక్యత ఆధారపడిఉంది. ప్రపంచ వ్యాపితంగా కమ్యూనిస్టు, సోషలిస్టు, తదితర అభ్యుదయకర పార్టీల మధ్య ఐక్య కార్యాచరణకు, ఇది పునాదిగా ఉపకరించగలదన్న మార్షల్ టిటో ఆశాభావం సోషలిస్టు వుద్యమ ఐక్యతకు గల నూతన అవకాశాలను స్ఫురింప జేస్తున్నది

ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించేందుకై సోవియట్ యూనియన్ తీసుకున్న చర్యలు, అంతర్జాతీయరంగంలో గొప్ప ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. నిరాయుధీకరణ విషయమై తాము సైతం ఏవో కొన్ని చర్యలను తీసుకోక తప్పదని బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాద వర్గాలు భావిస్తున్నారు. యుద్ధ కూటములను రద్దు చేయాలన్న ఆందోళన రోజురోజుకూ హెచ్చుతున్నది.

అంతిమ లక్ష్యమైన సోషలిజాన్ని సాధించే పద్ధతులపై గల సిద్ధాంత భేదాలను పక్కకు నెట్టి, శాంతి స్థాపన, కార్మిక హక్కుల రక్షణ అను తక్షణ కార్యక్రమంపై ఐక్యత సాధించవలసినదిగా, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ఇచువదవ మహాసభ ప్రపంచ సోషలిస్టు ఉద్యమానికి విజ్ఞప్తి చేసింది అందుకను గుణ్యంగానే, సోవియట్ యుగోస్లావ్ పార్టీల సంయుక్త ప్రకటన వెలువడ్డది ఈ ప్రకటన అంతర్జాతీయ సోషలిస్టు, అభ్యుదయకర ఉద్యమాలమధ్య ప్రత్యక్ష కార్యాచరణకు సహకారానికి త్రోవ తీయగలదని ఆశించుదాం.

ఐస్లాండ్‌లో పార్లమెంటు ఎన్నికలు

అమెరికన్ విమాన స్థావరాల భవిష్యత్తు వీటిలో తేలగలదు

రెక్జావిక్, జూన్ 24

ఐస్లాండ్‌లో కొత్త పార్లమెంటు ఎన్నికలు నేడు ప్రారంభమయాయి ఇవరకు ఏ ఎన్నికలకూ లేని ప్రాధాన్యత ఈ ఎన్నికలకుంది ఐస్లాండ్‌లో అమెరికావారు ఏర్పరచుకున్న యుద్ధ విమాన స్థావరాల భవిష్యత్తును కొత్త పార్లమెంటు తేల్చబోతూంది

ముప్పటి పార్లమెంటులోని మొత్తం 52 స్థానాలలో 31 స్థానాలు గల జాబితాను పార్టీలు, ఈ స్థావరాలు వెంటనే రద్దుకావాలని ఖచ్చితంగా ప్రకటించాయి పార్లమెంటులో 21 స్థానాలు కలిగి, అన్నిటికన్నా పెద్ద పార్టీగా వున్న స్వతంత్రులు పార్టీ మాత్రం తొందరపడ కూడదంటూంది. ప్రస్తుత ప్రధాని ఈ పార్టీ వాడే

ఐస్లాండ్ ప్రజలు ఈ ఎన్నికల పట్ల అత్యుత్సాహంతో పోలింగులో పాల్గొన్నారు.

"లక్ష్యసాధనలో చైనావారి క్రమశిక్షణా కఠోరదీక్షా నన్ను ముగ్ధుణ్ణి చేశాయి"

కూనూరుసభలో తన చైనా పర్యటన అనుభవాలను తెలుపుతూ డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ ప్రకటన

కూనూర్, జూన్ 23

తాము విశ్వసించుతున్న లక్ష్యాలను సాధించేందుకు అత్యంత క్రమశిక్షణతో, కఠోరదీక్షతో చైనావారు సాగించుతున్న కృషి తనను ముగ్ధుణ్ణి చేసిందని డాక్టర్ సి. పి. రామస్వామిఅయ్యర్ ఇక్కడ ప్రసంగిస్తూ తెలియజేశారు.

అయితే ఇదేరకమైన కఠోరమైన క్రమశిక్షణతోనూ, దీక్షతోనూ మానవులు ఎంతకాలం పనిచేయగలరనేది మనం పేచిమాడవలసిన విషయమని ఆయనన్నారు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షులైన డాక్టర్ రామస్వామి అయ్యర్ మొన్న గురువారం నాడు వై యమ్ సి ఎ లో తన చైనా పర్యటన అనుభవాలను గురించి ప్రసంగించారు

సభకు భారత సుప్రీమ్ కోర్టు అటార్నీ జనరల్ శ్రీ యమ్ సి సెతల్వాడ్ అధ్యక్షత వహించారు.

డాక్టర్ రామస్వామి అయ్యర్ తన ప్రసంగంలో ఇలా చెప్పారు

"వైశాల నాగరికత బహుశా ప్రపంచంలో కెల్లా ప్రాచీనమైనది ఆ దేశంలో కొత్తగా ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం అతి త్రీవ్రమైన చర్యలద్వారా అంతకుముందు ఎంతో కాలంగా పేరుకొనివున్న లంచగొండితనాన్నీ, యాచకత్వాన్నీ సమూలంగా నిర్మూలించింది అక్కడ కాయకష్టాన్ని శ్రీమంతులు దుర్వినియోగపరుస్తూ భవనాల నిర్మాణం హెచ్చుగా కాయకష్టం మూలంగా జరుగుతోంది సిద్ధాంతపద్ధతిలో భవనాల నిర్మాణం రాత్రుళ్లు, పగళ్లుకూడా సాగుతోంది అనుకున్న కాలంలో పనిని వారు పూర్తి చేయగలుగుతున్నారు.

"పిల్లల విద్య విషయంలో చైనాలో చాల శ్రద్ధ తీసుకొంటున్నారు. తమ బిడ్డలను విద్యావంతులను చేయడానికి వారు చేస్తున్న ప్రయత్నాలు నన్ను ఎంతగానో తృప్తిపరచాయి అయితే ఉన్నత విద్యలో కారంతగా ఇంకా ముందుకు వెళ్ళలేకపోయారు. కాని ప్రాథమిక విద్యనుండి యూనివర్సిటీ దశ వరకూ విద్యార్థుల కందరికీ ఉచిత విద్యను ఏర్పాటు చేశారు ప్రతి యూనివర్సిటీ కొన్ని సబ్జెక్టులలో ప్రత్యేక శిక్షణ యిస్తోంది అందువలన ఒక యూనివర్సిటీలో యూనివర్సిటీకి నకలుగా తయారు అయ్యే అవకాశం లేదు.

విద్యావంతుల్లో నిరుద్యోగులే లేరు

"విద్యావంతులలో అక్కడ నిరుద్యోగులంటూ లేనేలేరు."

తాను తిరిగిన చైనా జాతీయ దినోత్సవాల దృశ్యాలను గురించి డాక్టర్ రామస్వామి అయ్యర్ ప్రస్తావించి ఆ బ్రహ్మాండమైన ఉత్సవానికి ముగ్ధుడనయ్యా నన్నారు.

అంతసేపు వారు నిశ్శబ్దంగా ఎలా కూర్చోగలిగారా? అని నేను నివ్వెరపోయాను ఈఉత్సవాల సందర్భంలో పెకింగ్‌లో బ్రహ్మాండమైన సైనిక ప్రదర్శనం జరిగింది ఆ ప్రదర్శనాన్ని పాలక్షలమంది ప్రజలు కూర్చుని నిశ్శబ్దంగా చూడటం నిజంగా అపూర్వమైన విషయం

"చైనా కొన్ని లక్ష్యాలను నిర్ణయించుకొని వాటిని సాధించేందుకు దృఢనిశ్చయాన్ని తీసుకొన్నది భారీ పరిక్రమలను పెంపొందించుకోవాలనీ, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను స్థాపించుకోవాలనీ, వ్యవసాయోత్పత్తిని పెంచుకోవాలనీ కృషిసాగించుతోంది ఈ లక్ష్యాల సాధనకోసం ఎంతమూల్యాన్నైనా అయినా అని చెల్లించదలచుకొంది. ఏమిటా మూల్యం? అత్యంత కఠోరమైన క్రమశిక్షణ, లక్ష్యసాధనపట్ల అపూర్వమైన పట్టుదల వీటిని స్వయంగా చూడవలసిందేగాని చెప్పితే నమ్మేట్లుగా వుండవు పార్టీ పట్ల వారికిగల విధేయతను కూడా స్వయంగా చూడవలసిందేగాని చెప్పతగిందికాదు

పొంపొట్టు చేసేవారికి నచ్చజెప్పే పద్ధతి

ఎవరైనా కొంతపాటుతేస్తే వారిని పార్టీ కార్యాలయంలోకి తీసుకొని వచ్చి ఆ తప్పును వివరించి, తప్పుచేస్తే దేశానికి, ప్రజలకు ఎంతనష్టమో బోధిస్తారు ఇంకా ఆ బోధనలువిన్న వ్యక్తి మళ్ళీ తప్పు చేయడానికి జంకుతాడు

నవచైనాలో భూస్వామికి రాజకీయ హక్కులుండవు ఆ దేశంలో మతంకూడాలేదు, పారిశ్రామికంగా చైనా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతోంది. అయితే అది హైడ్రో విద్యుత్ పరిక్రమల విషయంలో భారత దేశంతో పోలిస్తే ఇంకా తెలియబడే వుంది

"చైనాలోని ప్రజలంతా భారత-చైనాదేశాల అత్యంత స్నేహంగా వుండాలని గాఢంగా వాంఛించుతున్నారు. మేము ఎక్కడికెళ్లినా మమ్ములను"హిందీ-చీనీ భాయిభాయి" అనే నినాదాలతో అభ్యాయతతో ఆహ్వానించారు."

తన పర్యటన సందర్భంలో చైనాలోని ఉత్పత్తికి సంబంధించిన లెక్కలను పేర్కొంటానని, వాటిని త్వరలోనే ప్రచురిస్తానని ఆయన చెప్పారు.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ సెతల్వాడ్ మాట్లాడుతూ యిలా అన్నారు

"కమ్యూనిజం అంటే మనం యిష్టపడవచ్చు, యిష్టపడకపోవచ్చు కాని మనం ప్రపంచంలో ఒక ప్రధానమైన జాతిగా అభివృద్ధి చెందాలంటే మనలో అత్యంత క్రమశిక్షణవుండటం అవసరం భారతదేశంలో అలాంటి క్రమశిక్షణను కొనసాగిస్తే మనమే అలవరచుకొని అనుసరించాలి"

గోవాలో అమానుష నిర్బంధ విధానం అవుజేయించాలి

నెహ్రూకు గోవా జాతీయ వాదుల విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 24

గోవాలో పోర్చుగీసు జాతి సాగించుతున్న అమానుష నిర్బంధ విధానాన్ని, అరెస్టులను ఆపుజేయించడానికి ప్రధాని నెహ్రూ కాముస్వెల్తు దేశాలలోనూ, ఇతర దేశాలలోనూ తన పలుకుబడిని వినియోగించాలని గోవా జాతీయ నాయకులు ప్రధానికు విజ్ఞప్తి చేశారు.

లండనులో ఉన్న శ్రీ నెహ్రూకు మీరు ఒక టేలిగ్రామ్ పంపుతూ, ఇప్పుడు గోవాలో సాగుతున్న ఘోర నిర్బంధకాండ గురించి తెలియజేశారు ఇటీవల అరెస్టయిన ప్రముఖుల పేర్లనుకూడా వారు తెలియజేశారు ఇందులో డాక్టర్లు, లాయర్లు, పత్రికలు, భూస్వాములుకూడా ఉన్నారట అరెస్టుచేసి చిత్రహింసలు చేసినందువలన కృష్ణ, పోరబో అనే ఆయన మరణించాడనీ, ప్రతిఘటనలను నాశనంచేసే ఫాసిస్టు పద్ధతిని ఇనిపోలి ఉన్నాయనీ అన్నారు.

గోవాలో జాతీయఉద్యమం లేదని పోర్చుగీసు ప్రభుత్వం చెబుతూన్నప్పుడు ఈ అరెస్టులు దేనికి అని మీరు ప్రశ్నించారు.

నాగులతో అస్సాం రైఫిల్ దళం పోరు

ఇంఫాల్, జూన్ 24

కోహిమా గ్రామానికి సమీపంలో అస్సాం రైఫిల్ దళానికి నాగజాతి వారికి మధ్య కొద్దిసేపు కాల్పులు జరిగినాయనీ, నాగజాతి వారు పారిపోయారనీ అధికార ప్రకటన తెలుపుతూంది

రోడ్డుమీదకు జారి మార్గాలరోధం కలిగిస్తున్న బండరాళ్ళను తొలగించడానికి కూలీలను పంపగా నాగజాతి వారు కాల్పులు కాల్చారనీ, కూలీలకు రక్షణగా వెళ్ళిన అస్సాం రైఫిల్ దళం ఎదురుకాల్పులు జరపవలసివచ్చిందనీ ఆ ప్రకటన

ఉత్తర భారతంలో పత్రికా విలేఖరుల పర్యటన

కేంద్రప్రభుత్వ పత్రికా సమాచార శాఖవారి యేర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 23

ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, పెప్సూ, హిమాచలప్రదేశ్ మొదలగు ప్రాంతాలలో కమ్యూనిటీ ప్రాజెక్టులను, ప్రభుత్వ నిర్మాణ కార్యక్రమాలను పత్రికా విలేఖరులు పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖవారు ఒక కార్యక్రమం నిర్ణయించి తగు యేర్పాటు చేశారు.

ఈ పర్యటనలో పాల్గొనవలసిందిగా సియాసత్ (హైదరాబాద్), విశాలాంధ్ర (విజయవాడ), దినతంతి (మద్రాస్), కేరళ కౌముది (త్రివేండ్రం), జాగాంతర్ (కలకత్తా) అస్సోసియేటెడ్ (కలకత్తా) సమాజ్ (పటన్) లోకమాన్య (బొంబాయి) లోకవాణి (జయపూర్) ప్రపంచ (హుబ్లి) సయీ దునియా (ఇందూర్) భారత సేవక్ (ఢిల్లీ) లోక్ సంకేత్ (జమ్మూ) పత్రికల ప్రతినిధులు ఆహ్వానించబడ్డారు

"విశాలాంధ్ర" పత్రిక ప్రతినిధిగా శ్రీ కొసరాజు రేమయ్యగారు ఈ పర్యటన కార్యక్రమంలో పాల్గొంటున్నారు

వీరితో బాటు బొంబాయినుండి ప్రొఫెసర్ శ్రీ ఎ కనికర్‌కూడా అహ్వానించబడ్డారు.

కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ కమల్ కుమార్ ఈ ఉదయం ఆహ్వానితులు సందర్శించ వలసిన పర్యటన ప్రదేశాలను గురించి వివరించారు

ఈ విలేఖరులబృందం నేటి సాయంకాలం 8-20 గంటలకు ఇక్కడనుండి బయలుదేరి నిలాఖేరి, భాక్రానంగల్, సిమ్లా, మండి, ప్రభాకర్ కోట్, అమృతసర్, ఫిలౌర్, జాధియానా, మొగాఖనిల్, పాటియాలా, అంబాలా, మరాన్‌పూర్, డెహరాడున్, హరిద్వార్, రూర్కీ మొదలగు ప్రదేశాలలో నున్న ప్రాజెక్టులు తదితర అభివృద్ధిప్రణాళికలను సందర్శిస్తారు

ఈ బృందం పై ప్రాంతాలు సందర్శించి జూలై 12 వ తేదీకి తిరిగి ఢిల్లీ చేరుకుంటారు ఈ బృందంతో కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ కమల్ కుమార్, అసిస్టెంట్ శ్రీ మోహీంద్ర సింగ్ గార్లు వుంటారు (వి వి.)

చైనా కార్మికుల జీతాల పెంపుదల

గృహవసతి వగైరాల అభివృద్ధి

పెకింగ్, జూన్ 15

నేటి మధ్యాహ్నం చైనా పార్లమెంటులో ఉపప్రధాని, ఆర్థికమంత్రి అయిన లీసీన్-నీన్ ఈ ఏడాది పనివారి జీతాల పగటున నూటికి 14.5శాతములు పెంచబడుతున్నాయని చెప్పినట్లు నవ చైనా వార్తాసంస్థ ప్రకటిస్తూంది

ఈ పెరుగుదల ప్రభావం నిరుడు కన్న యీఏడాదిలో పనివారికి 125 కోట్లయువాన్‌లు ఎక్కువ ముట్టాలాయి ఉత్పత్తి శాఖలలోపనిచేసేవారికీ, పెద్ద ప్రాజెక్టు నిర్మాణాలలో పనిచేస్తున్న వారికీ, నైపుణ్యంగల సాంకేతిక, శాస్త్రీయ వుద్యోగాలలోని వారికీ, నిపుణులయిన పనివారికీ ఈ పగటు కన్న ఎక్కువే జీతాలు పెరుగుతాయి.

ప్రాథమిక పాఠశాలల వుపాధ్యాయులకూ, తాలూకాలలోని సహకార సరఫరా, మార్కెటింగ్ సొసైటీలలో పనిచేసేవారికికూడా జీతాలు పెరిగుతాయని చెప్పారు.

వివిధ కేంద్రమంత్రిత్వ శాఖలలోనూ తదధీన కార్యాలయాలలోను పనిచేసే వుద్యోగులలోపం 1 కోటీ 31 లక్షల చదరపు మీటర్ల నైపుణ్యం గల ఇళ్ళు నిర్మించబడతాయని కూడా చెప్పారు.

గడచిన కొద్దిసంవత్సరాలలో కార్మికుని ఉత్పాదకశక్తి పెరిగిందనీ, దాని ప్రకారం అతనిజీవితంకూడా అభివృద్ధి పొందడం అవసరమనీ ఆయన అన్నారు గడచిన కొద్ది సంవత్సరాలలో కార్మికుని జీవితంలో వచ్చిన అభివృద్ధిని వివరిస్తూ, 1955లో అవసర సమయంలో జీతాలు పెరగలేదని చూపారు వివిధ శాఖలలో పాడ్యులు ఇటువంటి విషయాలలో ఎక్కువ శ్రద్ధచూపించాలనీ, నిత్యావసర వస్తువులు సమృద్ధిగా లభించేటట్లు చూడడం, కార్మికుల యోగక్షేమాలు గూర్చి అధికశ్రద్ధచూపడం అవసరం అని ఆయన చెప్పారు

కార్మికులేగాక, పరిశ్రమ యజమానులు యోగక్షేమాలను కూడా ప్రభుత్వం గమనిస్తుందని లీసీన్-నీన్ అన్నారు. దేశంయొక్క ఆర్థికస్థితి ఇంకా బాగుపడడానికి వారు చేయుగలిగించినచాలావుందన్నారు. సోషలిజంలోనికి మార్పు తెచ్చాక పారిశ్రామిక యజమానులలో చాల ఎక్కువమంది ప్రభుత్వంతో కలిసి పరిశ్రమల్ని నిర్వహించడానికీ, సహకార పద్ధతిలో నిర్వహించడానికీ పూనుకొన్నారనీ, వీరి వాటాలు ఏ పరిమితిలో వుండాలో ప్రభుత్వం త్వరలోనే నిర్ణయిస్తుందనీ ఆయన అన్నారు

ప్రభుత్వంతో సహకరిస్తున్న ఈ తరగతి పారిశ్రామిక యజమానులకు ఏ వుద్యోగాలివ్వాలో, ఎంత జీతాలివ్వాలో స్థిరీకరించడానికి ప్రభుత్వం పూనుకొందనీ, చిన్న వర్తకులూ, చిల్లర వర్తకులూ, పెత్తి గంపలవాళ్లూ సహకార పద్ధతిలో తమ వ్యాపారం పెంచుకోడానికూడా ప్రభుత్వం తోడ్పడుతుందనీ అన్నారు.

హైవేస్ మేస్త్రీలను ఉద్యోగాల నుంచి తొలగించడం తగదు

ముఖ్య-ఉపముఖ్య మంత్రులకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్ష కార్యదర్శుల విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, జూన్ 25

ఇప్పటికి 8-10 సంవత్సరాలు సర్వీసు వున్న పి డబ్ల్యు డి హైవేస్ మేస్త్రీలను ఉద్యోగాల నుండి తొలగించడం భావ్యం కాదనీ అలా తొలగించడం తప్పనిసరి అయితే కనీసం వారికి వేరే ఉద్యోగాలనైనా చూపాలనీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రులను కలుసుకొని విన్నవించనున్నారు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారిని ఈ హైవేస్ మేస్త్రీలు నిన్న విజయవాడలో కలుసుకొని తమ పరిస్థితులనువివరించినట్లు తెలుస్తూంది.

ఆస్ట్రేలియాలో లేబర్ ప్రభుత్వం వస్తే అణ్వస్త్రాల తయారీకి డబ్బును మంజూరుచేయనని లేబర్ పార్టీ ఉపనేత అన్నారు.

ఆహమ్మదాబాదు జౌళి మిల్లుల లాభాలు

అహమ్మదాబాదు, జూన్ 23

అహమ్మదాబాద్‌లోని మొత్తం 65 జౌళి మిల్లుల్లోనూ 46 మిల్లులు 1955 లో మొత్తం 896 లక్షల రూపాయల లాభం సంపాదించాయని "మజ్దూర్ సందేశం" పత్రికవల్ల తెలుస్తోంది అహమ్మదాబాద్ కార్మిక సంఘంవారు ప్రచురిస్తున్న వైవారపత్రిక యీ 'మజ్దూర్ సందేశం'

ఈ మిల్లుల జమా ఖర్చులను పరిశీలిస్తే వచ్చిన మొత్తం లాభం 896 లక్షలలోనూ మేనేజింగ్ ఏజంట్లకు కమిషన్‌గా ముట్టింది 200 లక్షలుందని ఆ పత్రిక అంటోంది అరుగుదల నిధికింద 224 లక్షలనుఅట్టిపెట్టారు పోతే నికర లాభం 472 లక్షలు మిగిలింది

దీపం ఉండగానే యిల్లు చక్కబెట్టుకొనే అవకాశం

భూస్వాములకు ప్రభుత్వం ఇస్తున్నదని ఆచార్య వినోబాభావే విమర్శ

కుదురాంతకం (నెల్లూరుజిల్లా), జూన్ 24

భూస్వాముల వర్గానికి చెందినవారిచే నడుపబడుతున్న ప్రస్తుత ప్రభుత్వం భూసంస్కరణల చట్టాలను చేయదనీ, ఒకవేళ చేసినా భూస్వాములు తమ భూములను విభక్తం చేయడానికి, అమ్మివేయడానికి తగినంత వ్యవధి యిస్తుందనీ నేడు ఆచార్య వినోబాభావే అన్నారు.

భూమి పంపకం సమస్య చట్టాలు చేయడంద్వారా పరిష్కారమవుతుందనుకోవడం లాభం లేదని ఆచార్య వినోబాభావే నేడు శిరిసెల్లూరు గ్రామంలో మాట్లాడుతూ అన్నారు భూదానోద్యమం నిర్వర్తించ దలచుకొన్నది చట్టాలు నిర్వర్తించలేవని ఆయన అన్నారు.

చట్టాలు ఉన్నప్పటికీ కాల్యనిబాహాలు కేలాదిగా దేశంలో సాగిపోతున్న ఉదంతాన్ని శ్రీ భావే పేర్కొన్నారు. 'అస్పృశ్యత పాటించడం నేరమని చట్టంలో ఉంది కాని హరిజనులను కాశీ విశ్వవిద్యాలయంలోకి పోనివ్వడంలేదు. అందుచేత ప్రజాభిప్రాయం అనుగుణంగా లేనిపోతే చట్టాలు నిష్ప్రయోజనం' అని ఆయన అన్నారు

ఇంకా ఇలా అన్నారు

"భూస్వాముల వర్గానికి చెందిన వారు ముఖ్యంగా అధిపత్యం వహించుతున్న ప్రస్తుత ప్రభుత్వంవారు తమ ప్రయోజనాలను కాపాడేందుకనుగుణంగా కొంటూ భూసంస్కరణ చట్టాలను తీసుకొనివస్తారని మనం ఆశించలేం. ఒకవేళ చట్టాలను తీసికొనివచ్చి నప్పటికీ భూస్వాముల తమ భూములను విభక్తం చేయడానికి, లేదా అమ్మివేయడానికి ఆ విధంగా చట్టాలకలవ వారికి కలిగే యిబ్బంది ఏమీ లేకుండా కాలుసినంత వ్యవధి కల్పించి మరీ చట్టాలు చేస్తారు. అంతేకాక నష్టపరిహారంయిచ్చేవిషయంకూడా ఉండనేఉంది

"భూదానోద్యమం తీసుకొనివచ్చే విధంగా చట్టాలద్వారా భూమి పంపకం ప్రజలలో సహకార ప్రేమభావాలు కల్గించలేదు భూదానోద్యమం నడిపేవారు భూపరిష్కరణ చట్టాలను ప్రభుత్వం తీసుకురాకుండా అడ్డుపెట్టడంలేదు. దానికి బదులు భూసంస్కరణలు తీసుకురావడానికి భూదానోద్యమం పరోక్షంగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకొని వస్తూంది"

వైశ్యేళ్ళ కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ ఓ వి. అలగేశన్ గత వారంరోజులుగా శ్రీ భావేతో సంచారం చేస్తున్నారు తమిళ తత్వశాస్త్రగ్రంథంలోని కురల్ భాగాలను ఆయన శ్రీ భావేకు చదివి వినిపిస్తున్నారు

మద్రాసు రేడియోయంత్రి శ్రీ బి పరమేశ్వరన్ కూడా శ్రీ భావేతో సంచారం చేస్తున్నారు

భూస్వాములకు హెచ్చరిక

మధురాంతకం, జూన్ 24

ధనిక భూస్వాములు త్వరపడి తమ భూమిలో కొంత భాగం పేదలు విని యోగార్థం ఇవ్వకపోతే విపత్కర పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని ఆచార్యభావే నేడిక్కడ భూస్వాములను హెచ్చరించారు.

"ఈ విపత్తును మూడలేనివారు గ్రుడ్డివారై ఉంటారు. దారిద్ర్యం హెచ్చిపోతున్నప్పటికీ పేదలు ఊరుకే కూచుంటారని మనం అనుకోలేం" అని శ్రీ భావే అన్నారు. ఇంకా యిలాఅన్నారు.

భూదానం ఫలితంగా తెలంగాణాలో వందలాది భూస్వాములు చంపివేయబడిన సంగతి, అక్కడి గృహాలు దహనపరచబడిన సంగతి మనం మరిచిపోకూడదు. ప్రభుత్వం అయిదుకోట్లు ఖర్చుపెట్టింది కాని ఈ భూదానాన్ని శాంతింపజేయలేక పోయింది. ఈసందర్భంలోనే భూదానోద్యమం ప్రారంభించాము. ఆకల్లోల ప్రాంతాలలో కొంత కాలమాగల్గాము. అందుచేత భూస్వాముల ఆలోచించి త్వరగా మేల్కొనాలని, కారుణ్యం, ప్రేమలతో భూమియివ్వాలని కోరుతున్నాను

భూదానోద్యమం భూస్వాములకు లాభకరమా, నష్టకరమా అని తాలూకాలోని భూస్వాములు శ్రీ వినోబాను అంతకుముందు కలుసుకున్నప్పుడు అడిగారు

శ్రీ భావే అందుకు సమాధానం చెబుతూ, లక్షలాది ప్రజల జీవితాలకు సంబంధించిన ఇంత పెద్ద ఉద్యమం తుంచిదా, చెడ్డదా? అని అడగడం వింతైన విషయం. దీనినిబట్టి చూస్తే భూస్వాముల ఇంకా గాఢ నిద్రాపరవశులై, సుప్తావస్థలో ఉన్నారని దీనినిబట్టి తెలుస్తుంది ఎందుకంటే వ్యాప్తినొందు తప్పు మరెవరూ ఆవిధంగా అడగరు. కూలీలు నిజాయితీగా పని చేయడం లేదని అంటే వారితో నేను ఏకీభవిస్తాను. రోజుకు ఎనిమిది గంటలు బదులు జాస్తి గంటలు పనిచేసేకూలీలు భూస్వాముండులను మోసం చేస్తారు. భూస్వాముండులు ఎంతతక్కువ యివ్వడానికి వీలైతే అంత తక్కువ వేతనాలనుయిచ్చి కూలీలను మోసం చేస్తారు ఈవిధంగా ఉభయులూకలిసి దేశాన్ని మోసగిస్తున్నారు.

భూమిలేనివారికి భూమియిస్తేతప్ప ఉత్పత్తి ఎన్నటికీ పెరగదు అప్పుడే వారు భూస్వాములతో సహకరించి పనిచేస్తారు సరిగా సాగుచేయని, లేదా బంజరుగాపడివున్న భూమి ఎక్కడైనా ఉంటే అది ఏభూస్వామిలో చెందిఉన్నట్టు నేను చూస్తున్నాను. చిన్నముడిబాగుగా సాగుచేసినదిఉంటే పేదవారికి చెందినదిగా ఉంటూంది. పొలాల్లో పనిచేయని వారిచేతుల్లో పొలాలు ఉండడం విపత్కరమేగాక నేరం కూడానని నా అభిప్రాయం అందుచేత భూస్వాములు భూమిలేని వారికి భూమి యివ్వడంవలన తమను తాము రక్షించుకోవడమేగాక దేశాన్నికూడా రక్షించిన వారవుతారని నా అభిప్రాయం. భూదానోద్యమం ఇందుకు కర్తవ్యాన్ని అవకాశాన్ని వారికిస్తోంది. ధర్మాన్ని స్థాపించడానికి వీలిస్తోంది."

రాష్ట్రీయ, భాషా దురభిమానాలు

విడనాడమని కాంగ్రెసువాదులకు శ్రీ పంత్ ఉద్బోధ

నైనిటాల్, జూన్ 24

కాంగ్రెసువాదులు రాష్ట్రీయ, భాషా దురభిమానాలను పరిత్యజించి దేశాన్ని స్వయంపోషకంగా చేయడమేగాక భాగ్యవంతం చేసే కార్యక్రమానికి తమ జీవితాలను అంకితం చేయాలని ఇక్కడ కేంద్రమంత్రి పండిత పంత్ ఉద్బోధించారు

నైనిటాల్ కాశీపేట్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో పండిత పంత్ మాట్లాడుతూ యిలా అన్నారు:

మనదేశ స్వాతంత్ర్యానికై పోరాడే సమయంలో కాంగ్రెసువాదులు ఎలాంటి దేశభక్తిని, ప్రజానీకాన్ని దృష్టిని ప్రదర్శించారో అదేవిధంగా నేడు అదే దృష్టితో దేశపునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనాలి సోదర ప్రేమ, జాతీయభావం, ఆత్మవిశ్వాసం-ఈ లక్షణాలతోనే మన దేశ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించుకోగలిగాం. ఆ నాడు మన మనస్సులలో కుల, మత దురభిమానాలు లేవు విదేశ పాలనపట్నాన్నుండి మాతృభూమిని విముక్తి చేయాలనే ఏకైకలక్ష్యంతో, మనమంతా స్వాతంత్ర్య ఉద్యమంలో చేరాం

ఇప్పుడు ఆర్థిక స్వాతంత్

అదనపు పనికి అదనపు జీతం

తణుకు తాలూకా గ్రామోద్యోగుల కోర్కె

తణుకు, జూన్ 21

తణుకుతాలూకా గ్రామోద్యోగుల సంఘంవారు నిన్నటిరోజు కొవ్వూరు రెవిన్యూడివిజనల్ ఆఫీసరును తణుకు సబ్‌కోర్టులో కలుసుకొని ఒక వినతి పత్రం సమర్పించారు.

రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం నుంచి తిరు ఉత్తర్వులు లేకుండా తాము భూమిపిస్తు సర్‌చార్జీ లెక్కలు తయారు చేయమని, స్టేషనరీ, ఫారాలు అవసరం లేకుండా గవర్నమెంటు సప్లయిచేయవలసిందని, జూన్ గెజిటెడ్ గవర్నమెంటు ఉద్యోగులు పొందే సదుపాయాలు గ్రామోద్యోగులకు కూడా వర్తింపచేయాలని, అదనపు పనికి అదనపు జీతం బత్తెములు లేనిదే చేయమని అందులో తెలియజేశారు

ఈనాల్గు కోర్కెలు శ్రద్ధగా విని, వీటిని పైఅధికారుల దృష్టికి తెస్తానని రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు హామీ ఇచ్చారు.

బజారు ధరలు

విజయవాడ, జూన్ 25

(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం ధరలు

మేలిమి పోగు	103	8 0
నూపా	102	0 0
నవరసు 68 0 0 జూ	67	0 0
కెండి 100 తులములు	172	0 0
1 తులము	1	12 6

ధాన్యం ధరలు

24 కెంబరు	24	8 0
కంకసున్నాలు	23	8 0
12 కెంబరు	22	12 0
అక్కుర్లు	22	12 0
తనుము	22	8 0
కొబ్బరిపుడి	22	8 0

బియ్యం ధరలు

24 కెంబరు	50	0 0
కంకసున్నాలు	54	0 0
12 కెంబరు	51	8 0
అక్కుర్లు	51	8 0
తనుము	50	8 0
కొబ్బరిపుడి	50	8 0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	56	0 0
కందులు	86	8 0
నల్లపెసలు (మూగాని)	42/-44	0 0
పచ్చపెసలు 280 పౌ॥	41	8 0
పచ్చపెసలు (పెట్టని)	42	8 0
పెసరలు (శేకవారి)	87	0 0
పెసరలు (పంజాబు)	85	0 0
ధనియాలు 90 పౌనులు	34	0 0
ఉలవలు	32/-33	0 0
ఆముదాలు	40	0 0
పందిదార (ఉయ్యూరు)	93	6 6
చెట్లం మణుగు	4/- 5	0 0
మిర్చి	18/- 26	0 0
నీరల్లి ,,	1	8 0
వెల్లుల్లి ,,	7	0 0
చింతపండు (మణుగు)	5/-8 7	4 0
నువ్వుల నూనె (మణుగు)	23	0 0
కొబ్బరినూనె డబ్బా	25	4 0
పేరుసెనగపప్పు 177 పౌ॥	57/- 80	0 0
,, నూనె మణుగు	16	2 0
,, రేగి 160 పౌ॥	15	10 0
,, నుడ్డిపిండి 160 పౌ॥	17	8 0
కొబ్బరికాయలు 1000	118	0 0
పసుపు పుట్టి	160	0 0
నంచులు 100	98	8 0
ఫార్వర్డు	98	8 0

కొత్తగూడెంలో 6000 కార్మికుల ప్రదర్శనం

బొగ్గుగనుల ట్రిబ్యునల్ అవార్డును అమలుపర్చాలని డిమాండు

(విశాలాంధ్ర విలేఖరి)

కొత్తగూడెం, జూన్ 24

అఖిలభారత బొగ్గుగనుల ట్రిబ్యునల్ అవార్డును అమలు పర్చాలింది గా కోరుతూ మొన్న సాయంత్రం 6000 మంది కొత్తగూడెం గని కార్మికులు ఊరేగింపు జరిపారు.

గనుల ట్రిబ్యునల్ మే నెల 26 వ తేదీన ఈ అవార్డును ప్రకటించింది దీన్ని అమలుజరిపేది లేంది సింగరేణి కాలరీస్ మేనేజిమెంటు ఇదమిద్ధంగా ఇంతవరకు ప్రకటించలేదు. ఈసందర్భంలో గని కార్మిక యూనియన్ ఆధ్వర్యాన ఈ ఊరేగింపు ఏర్పాటు చేయబడింది. ఊరేగింపు అనంతరం యూనియన్ నాయకులు మేనేజిమెంటుకు మెమొరాండం సమర్పించారు.

శ్రీయుతులు టి. బి. విఠల్‌రావు, గాదం బాబయ్య, పర్సా సత్యనారాయణ, యం. కొమరయ్య, బి. సూర్యారావు, ఎం. ఎ. సలాంగార్లు కంపెనీ డిప్యూటీజనరల్ మేనేజరుతో కలిసి మాట్లాడారు.

అవార్డుపట్ల తమకు వ్యతిరేక అభిప్రాయంలేదని, అమలుపర్చే విషయంలో అన్నిశాఖలీలకంటే ముందుగానే అమలుపరుస్తామని, ఆ విషయంలో పూర్తిగా విశ్వసంతో వుండవచ్చని డిప్యూటీజనరల్ మేనేజరు శ్రీ శర్మ హామీ యిచ్చారు.

ట్రిబ్యునల్ తన తీర్పులో సింగరేణికాలరీస్ కంపెనీగురించి వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ఉదహరించి కంపెనీపై అదనపు బాధ్యతవుందని అవార్డును అమలు పర్చడంలో కూడా - ఇతర అన్ని కంపెనీలకంటే ముందువడి ట్రిబ్యునల్ యిచ్చిన అభిప్రాయాన్ని బలపరచవలెనని శ్రీ విఠల్‌రావుగారు స్పష్టంచేశారు.

శ్రీ శర్మగారు సమాధాన మిస్తూ బొగ్గు ధరను పెంచవలెనని తాము ప్రభుత్వాన్ని కోరతున్నామని, ఆ విషయం తెలియగానే అవార్డును అమలు పరచుకొనుమని, ఒకటి-రెండు రోజులు వేచియుండమని అవార్డుపై అప్పీలుచేసే ఉద్దేశ్యం తమకులేదని, ఇతర కంపెనీలు అప్పీలు చేసిన పరిస్థితిలో ఒకవేళ ట్రిబ్యునల్ 'నే' ఆర్డరు యిస్తే తప్ప, తాము మాత్రము, అవార్డును అమలు పరుస్తామన్నారు ఇతర కంపెనీలు అప్పీలు చేసినా, అవార్డును అమలుపరచటానికి ఆటంకము ఏమి యుండదుగదా అని ప్రశ్నించినమీదట, ఆపరిస్థితిలో నిర్ణయం తీసికోవల్సింది కంపెనీ డైరక్టర్లబోర్డు అని అన్నారు.

తర్వాత యిండ్లఅద్దెవిషయం ప్రస్తావిస్తూ కార్మికులకు చాలాకాలంగా కంపెనీ ఉచితంగా యిస్తు యిస్తున్నదనీ, అందువల్ల యింటిఅద్దె వసూలు చేయవద్దనీ యూనియన్ నాయకులు కోరారు. యింటిఅద్దె వసూలుచేస్తే అనేక చిక్కులు ఏర్పడుతాయని చాలామందికి గడ్డిగుడిసెలు మాత్రమే యివ్వబడ్డాయనీ ఏటా ప్రతి గుడిసెకు రిపేరుంగుకొరకు కంపెనీ చేసే ఖర్చంటే కార్మికుడు స్వయంగా ఎక్కువ ఖర్చు పెడుతున్నాడని అలాంటప్పుడు కార్మికునినుండి అద్దె వసూలు చేయడం తగదన్నారు యూనియన్ ప్రతినిధులు గడ్డిగుడిసెల విషయం ఆలోచించ వచ్చునని, క్వార్టర్ల విషయంలో అసలే అద్దె యివ్వము అంటే అంత సమంజసంగా యుండదని, అయినా యీ విషయం తాపీగా ఆలోచించ వచ్చని డిప్యూటీ జనరల్ మేనేజరు అన్నారు అవార్డు అమలు గురించి కార్మికుల్లో యున్న ఆందోళన తమకు తెలుసునని, సమస్యలకు నచ్చచెప్పి తగిన సహకారం, యూనియన్ అందించిన పక్షంలో అతి త్వరగానే అవార్డును అమలు జరుపుతామని శ్రీ శర్మ చెప్పారు.

అనంతరం యూనియను ఆఫీసులో శ్రీ టి.బి. విఠల్‌రావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

డిప్యూటి జనరల్ మేనేజరుతో, జరిగిన సంభాషణలను ప్రధాన కార్యదర్శి శ్రీ పర్సా సత్యనారాయణగారు వివరించారు ప్రదర్శనను జయప్రదం చేసిన కార్మికులకు యూనియన్ వారు వందనాలు తీర్చగలు, సభాధ్యక్షులు అభినందనలు సమర్పించుటతో సభ ముగిసింది.

పిక్కింగ్ డే అయినా 6 వేలమంది కార్మికులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇటీవలికాలంలో ఇంత మందితో ఇచ్చట ఊరేగింపు జరుగలేదు / మరో విశేషమేమంటే ఊరేగింపును జయప్రదం చేసేందుకు కార్మిక స్త్రీలు చంటిపిల్లలతో వచ్చి ఊరేగింపులో పాల్గొన్నారు

కార్మికుల్లో దినదిన ప్రవర్ధమాన మౌతున్న యూనియన్ పలుకుబడిని చూచిన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన కొందరు ఊరేగింపుపై కాల్పులు జరుగుతాయని చెబి నిల్లుకట్టుకొని ప్రచారంచేశారు కాని ఫలితం దక్కలేదు.

రాజమండ్రి మిల్లు లాకౌటు

హేమలతా టెక్స్‌టైల్ వర్కర్సు యూనియన్ నిరసన

పెదకాకాని, జూన్ 22

రాజమండ్రిలోని టెక్స్‌టైల్ మిల్లు మేనేజిమెంటు అక్రమంగా మిల్లు లాకౌటు చేసినందుకు నిరసన తెలియజేస్తూ నిన్న ఇక్కడ హేమలతా టెక్స్‌టైల్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు / కార్మికులకు విరాళంగా 15 రూపాయలు తాత్కాలిక సహాయంగా పంపాలని నిర్ణయించారు.

ఐక్యట్రేడ్‌యూనియన్ ఉద్యమ నిర్మాణానికి కలసిరావలసిందిగా ఇతర ట్రేడ్‌యూనియన్లను, వ్యక్తులను కోరారు.

త్వరలోరాష్ట్రట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ తిరిగి 'వర్కరు' పత్రిక తీసికొస్తున్నందుకు హర్షించుతూ, తమ కోటాగా వందపత్రికలకు సంవత్సర చందాదార్లను భర్తీచేయడానికి ఏజన్సీ తీసికోవాలని తీర్మానించారు ఇప్పటికే 70 మందిని సంవత్సర చందాదార్లుగా యూనియన్ కార్యకర్తలు కార్మికుల్లోనుండి చేర్చారు.

మిల్ క్వార్టర్సులో ఇటీవల ఇండ్లు కాలిపోయిన కార్మిక కుటుంబాల వారికి యూనియన్ నిధినుండి వంద రూపాయలు సహాయంగా విరాళ మివ్వాలనుకొన్నారు.

తమిళనాడు ప్రాంతంలోని టెక్స్‌టైల్ మిల్లులు, కార్మికుల పరిస్థితి, పనిభారం, వేతనాలు, ఉద్యమానుభవాలు తెలుసుకొనుటకుగాను యూనియన్ ప్రధాన కార్యదర్శిని, మరొక వర్కరును ప్రతినిధులుగా పంపాలని తీర్మానించారు.

బరంపురం హైస్కూల్ రజతోత్సవం

బరంపురం, జూన్ 23

బరంపురం సిటీ హైస్కూలు రజతోత్సవం ఇటీవల కడువైభవంగా జరిగింది. స్థానిక ఆంధ్రుల ఆధ్వర్యాన ఈ స్కూలు నడుపబడుతున్నది

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్టాభి కృష్ణ చౌదరి ఉత్సవాన్ని ప్రారంభించారు రెండు కొత్త బ్లాకులకుకూడ శంకుస్థాపనచేశారు ఈ బ్లాకుల నిర్మాణానికి శ్రీ పోలాకి శ్రీరంగం, శ్రీ వైశ్యరాజు బదరీనారాయణమూర్తి గార్లు చెరి 25,000 రూపాయలు విరాళంగా యిచ్చారు.

డాక్టరు రాధాకృష్ణ, పట్టాభి సీతారామయ్య, కుమారస్వామిరాజా, జగన్నాథదాస్, బాలకృష్ణరావుగార్లు పంపిన సందేశాలు చదువబడ్డాయి.

బంగారు గని కార్మికుల ఇక్కట్లు

పాచిపట్టిన నీళ్లు త్రాగి పనిచేయవలసినదుస్థితి

నారాయణనగరం, జూన్ 22

చిత్తూరు జిల్లా నారాయణనగరంలోని గోవర్ధన బంగారుగని కంపెనీ కార్మికులకుత్రాగడానికి పట్టిన మంచి నీరుకూడా దొరకడంలేదు పురుగులు చేరి, పాచిపట్టినవచ్చని నీళ్లు త్రాగి పని చేయవలసివస్తున్నది. అందువల్ల కార్మికుల కుటుంబాలు రోగాలకు గురి అవుతున్నాయి

గనిలో తగినంతమంది కార్మికులను నియమించలేదు వందమంది చేయవలసిన పని, ముప్పయి మంది తోనే చేయిస్తున్నారు. రోజుకు కూలి రు 1-1-0 లవంతున ఇస్తున్నారు కడుపు భత్యం ఇవ్వడంలేదు

ఈ సమస్యలను గురించి ఈనెల 17 వ తేదీన కార్మికులు సభ జరిపారు. ఈ లోపాలను వెంటనే సవరించాలని కోరుతూ తీర్మానించారు సభకు శ్రీ కె. వి. మునిస్వామిగారు అధ్యక్షత వహించారు.

రేట్లకు మించి మార్కెట్టు వసూళ్లు

విజయవాడ సభ నిరసన

విజయవాడ, జూన్ 22

విజయవాడ మునిసిపల్ నోటిఫికేషన్ నిర్ణయించిన రేట్లకంటె అధికంగా మార్కెట్టు కంట్రాక్టుదారు తాలూకా మనుష్యులు నిర్బంధంగా వసూలు చేయడంపట్ల నిరసన తెలియజేస్తూ మొన్న పాతుంగాలం గాంధీ పార్కులో జరిగిన బహిరంగసభలో తీర్మానించారు వెంటనే మునిసిపల్ అధికారులు తగు చర్యలు తీసుకొని వీటిని అరికట్టాలని కోరారు

శాంతియుతంగా మునిసిపల్ నోటిఫికేషన్ అమలుజరుపు ప్రయత్నించిన ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శిపై కంట్రాక్టుదారు మనుష్యుల దౌర్జన్యం చేశారని పేర్కొంటూ, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

సభకు శ్రీ గురుమహంతు బాబూరావుగారు అధ్యక్షత వహించారు శ్రీయుతులు పిళాపురపు కృష్ణమూర్తి, బూరాడ సీతారామయ్య, ఉప్పల పాటి రాజుచంద్రరాజు, దొడ్ల రామారావుగారలు ఉపన్యసించారు.

చేనేత ఆర్థిక సంస్థలో ప్రాతినిధ్యం

కృష్ణాజిల్లా చేనేత వస్త్రోత్పత్తి వ్యాపారుల మహాసభ అభ్యర్థన

గుడివాడ, జూన్ 22

ప్రభుత్వంవారు స్థాపించబోయే చేనేత ఆర్థిక సహాయ సంస్థలో తమకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరుతూ కృష్ణాజిల్లా చేనేత వస్త్రోత్పత్తి వ్యాపారుల మహాసభ తీర్మానించింది.

ఈ సభ గుడివాడలో ఈ నెల 17 వ తేదీన శ్రీ మానగాల మంగయ్యగారి అధ్యక్షతన జరిగింది.

భారతీయ చేనేతమగ్గాల దర్యాప్తు సంఘంవారు ఆంధ్రదేశ పర్యటనలో కృష్ణాజిల్లాను కూడ సందర్శించాలని వారిని తీర్మానంలో కోరారు. రాష్ట్ర చేనేత బోర్డులో చేనేత వస్త్రోత్పత్తి వ్యాపారులకు కూడ ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.

సభలు సమావేశాలు

లైఫ్‌ఇన్సూరెన్సు కాలరీడ్ ఫీల్డ్ ఆఫీసర్ల మహాసభ

ఆంధ్రప్రదేశ్ లైఫ్‌ఇన్సూరెన్స్ కాలరీడ్ ఫీల్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహాసభ ఈ నెల 29 వ తేదీ పుదయం 9 గంటలనుండి విజయవాడ రామమోహన్ లైబ్రరీహాలులోజరుగుతుంది. శ్రీ టి. బి. సోమయాజులుగారు మహాసభను ప్రారంభిస్తారు.

హయ్యర్ గ్రేడ్ ట్రెయినింగ్ స్కూళ్లు

మూసివేయరాదని నూజివీడు ఉపాధ్యాయ మహాసభ విజ్ఞప్తి

నూజివీడు, జూన్ 20

హయ్యర్ గ్రేడ్ ట్రెయినింగ్ స్కూళ్లను మూసివేయరాదని కోరుతూ ఇటీవల ఇక్కడ జరిగిన నూజివీడు తాలూకా ప్రాథమికోపాధ్యాయ మహాసభలో తీర్మానించారు

జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ బాదెళ్ళ సీతారామాచారిగారు ప్రతినిధులసభను ప్రారంభించారు. రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు మహాసభను ప్రారంభించారు

నూజివీడు హైస్కూలు మాజీ హెడ్మాస్టరు శ్రీ తోపల్లి వెంకటప్పయ్య, తెలుగు పండితులు శ్రీ రామానుజాచార్యులు, చక్రపాణి సత్యనారాయణశాస్త్రులుకూడ సభలో ఉపన్యసించారు.

కుప్పుస్వామి కమిటీ నివేదికను అమలుపరచాలని, ఉపాధ్యాయులకు ప్రమోషనుసెలవు మూడు నెలలకు పెంచాలని, టెక్స్‌టుబుక్ కమిటీలోకి ఛైదరేమన్ అభ్యర్థులను తీసుకోవాలని తీర్మానాలుచేశారు

తరువాత శ్రీ పాలడుగు కృష్ణబలరామమూర్తిగారు అధ్యక్షులుగా, శ్రీ వీరమాచనేని సుబ్బారావుగారు కార్యదర్శిగా పదిమందితో తాలూకా కమిటీని ఎన్నుకొన్నారు.

బి. ఎస్. సి. (ఆనర్సు) డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 21

1956 మార్చి ఏప్రిల్ నెలలలో జరిగిన బి ఎస్ సి (ఆనర్సు) డిగ్రీ పరీక్షలో ఈదిగువ నంబర్లుకల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

పార్టు 2 జువాలజీ (మెయిన్)

ప్రథమశ్రేణి 535 537 539

ద్వితీయశ్రేణి 536 538.

తృతీయశ్రేణి ఎవరూ లేరు.

ఎమ్మిగనూరు చేనేత కార్మికుల దుస్థితి

జీతాన్ని మింగివేసే జుల్మానాలు; విపరీతంగా ఇంటిఅద్దె వసూళ్లు

పెద్దకడుబూరు, జూన్ 23

ఆదోని తాలూకా పెద్ద కడుబూరుమండి శ్రీ కన్నారి నీలకంఠప్పగారు ఇలా వ్రాస్తున్నారు

ఆంధ్ర దేశంలోని చేనేత సొసైటీలన్నిటికంటె ఎమ్మిగనూరు చేనేత సొసైటీ చాల పెద్దది. 1939 లో ఇది కొన్నివేల వాటాలతో ప్రారంభించబడింది ఈరోజు ఈ సొసైటీలో కొన్ని లక్షల వాటాలు వున్నాయి.

కాని ఇక్కడి చేనేతవారి స్థితి చాల అధ్వాన్నంగా ఉంది వారికిచ్చే కూలితో జుల్మానాల పేరిట నాలుగవవంతు గుంజుతున్నారు బిడ్డింగులు కేరిట కొంత లాగుతున్నారు. బిడ్డింగులు కాలనీ అని నూరు ఇళ్లుకట్టించారు. ఒక్కఇల్లు స్వంతంగా కట్టుకోవాలంటే రు 2,000 లతో పూర్తి అవుతుంది. అలాంటిదానికి రు 3,500 లు ఖర్చు పెడుతున్నారు. ఇది చేనేత వారికి తలభారంగావుంది. బిడ్డింగు పది పదిహేను సంవత్సరాలకుగాని చేనేత వారికి చెందదు. అక్కరలేదన్నవారి వద్ద నెలకు పదిరూపాయల వంతున వాడుకవసూలుచేస్తున్నారు ఈకట్టెలు పడగేశ కొందరు ఇతరత్రా చీరలు, తదితర బట్టలు మార్చుకు పీవర్లద్వారా నేస్తున్నారు. మరికొందరు ఇతర వ్యాపార వృత్తులలోకి దిగారు. ఈ పరిస్థితులు చక్కచెట్టాలని కొందరు డైరెక్టర్లు తీర్మానాలు పెట్టారు. అని నెగ్గకపోతే తమ పదవులకు రాజీనామాలు ఇచ్చారు. ఇప్పుడు 2,000 మగ్గాలు మాత్రమే వున్నాయి. ఇవి ఇంకా తగ్గిపోయే ప్రమాదం వుంది.

ఈ సొసైటీలో 200 దాకా ఉద్యోగులు వున్నారు వీరికి జీతాలిచ్చే విషయంలో బందుప్రీతి, పక్షపాతం చూపిస్తున్నారు. అయిదవ తరగతి ప్యాసయిన ఒక వ్యక్తికి రెండు ఉద్యోగాలు ఇచ్చారు. అతనికి నెల మొత్తం జీతం రు 150 లు. కాని ఎస్. ఎస్. ఎల్. సి. వారి జీతం రు 85 లతో ప్రారంభిస్తారు. వారు మొదటి మూడు నెలలు ఊరికే పనిచేయాలి. బంధువులయితేపని, కాలంగడపగారం ప్యాసయినా వారి జీతం రు 65 లతో ప్రారంభిస్తారు. అసుధవం కలిగిన సొసైటీ కార్యదర్శిని మార్చి ఇంకొకరిని పెట్టారు అతనికి, సమస్యలకు మధ్య సామరస్యంలేదు ఈ సమస్యల నన్నిటిని త్వరలో సరిదిద్దవలసివుంది.

'చేనుమేసిన కంచె'

ఎర్రుపాలెం ఫారెస్టు అమీను ధోరణి

ఎర్రుపాలెం, జూన్ 22

ఖమ్మంజిల్లా మధిరతాలూకా జమలాపురం ఫారెస్టు రేంజిలో 4 బండ్ల వాసాలు పర్మిషను లేకుండా కొట్టుకెళ్ళినట్లు ఫారెస్టు చౌకీదార్లు మైలవరం జమీందారుపై చేసిన ఫిర్యాదును ఎర్రుపాలెం ఫిర్కా ఫారెస్టు అమీను కొట్టివేశారు.

ఇటీవల ఫారెస్టు చౌకీదార్లు పర్మిషన్ లేకుండా తోలుకెళ్తున్న వాలుగుబండ్ల వాసాలను రైతుసంఘ కార్యకర్త శ్రీ బాలిరెడ్డిగారి సహకారంతో పట్టుకొని పంచనామాచేసి కేసు నమోదుచేయటం, ఈ కేసును మట్టుపెట్టించేందుకు అయ్యారావుపేట కాబు మద్దతుతో మైలవరం జమీందారు ప్రయత్నించటం మున్నగు విషయాలు పాఠకులకు తెలుసు.

ఈ కేసు విచారించేందుకు 15 వ తేదీన ఎర్రుపాలెం ఫారెస్టు అమీను మైలవరం జమీందారు ఇంట్లోఅనధికారి "విచారణ" జరిపాడు కార్లింటిలోంచి మూడింటికి చీట్లు ఉన్నట్లు ఒకదానికి చీటీలేనందువల్ల రు 6 లు జరిమానా వేసినట్లు అమీను "విచారణ"నంతరం వెల్లడిచేశాడు.

ఇదిలావుండగా విజయవాడతాలూకా పొందుగుల గ్రామానికి చెందిన డొంకెన చెన్నయ్య అనే రైతు తన స్నేహితుల చేల్లోంచి 25 బడితెలు తెచ్చుకొని చొప్పదొడ్డికి పాతుకున్నాడు పోతెన బ్రహ్మయ్య అనే మరో రైతు ఎదురుకంప తెచ్చుకొన్నాడు. సాయంత్రం వేళ నవాబు వెళుతున్నా వీరిపై జంగ్లాత్ అమీను కేసు బనాయించాడు రు 24-6-0 జుర్మానావిధించి, వసూలుచేశాడు

అమీను చర్యలకు జమలాపురం నూరి అనే కార్మికుని యింకా పని చెయ్యవలసిందని యజమాని కోరాడు. "ఓవర్ టైము"నకు డబ్బుయిచ్చే అలవాటు లేనందువల్ల అతడు అందుకు నిరాకరించాడు అతనిని పనిలోకి రావద్దని యజమాని చెప్పాడు. మరునాడు అతడు పనిలోకి పోబడగా, బలవంతాన బైటకు పంపివేశాడు తక్కిన పనివారు యిదేమి అన్యాయమని అడిగితే, మీరు కూడ బైటకు పొండని వారందరిని బైటకు పంపివేశాడు.

కార్మికులు తమ యూనియన్ ద్వారా స్థానికి లేబరు యినస్పెక్టరుగారికి యీ అన్యాయాన్ని గురించి చెప్పుకొన్నారు. ఇంకా తగవు పరిష్కారం కాలేదు

పాలకొల్లు సహకార పంచదార మిల్లు

వాటా ధనం త్వరగా వసూలు చేయాలని నిర్ణయం

పాలకొల్లు, జూన్ 20

పాలకొల్లు సహకార పంచదార మిల్లు స్థాపనవిషయమై డైరెక్టర్లబోర్డు వారు ఏర్పాటుచేసిన సమావేశం 17 వ తేదీన ఇక్కడ జరిగింది సమావేశానికి భీమవరం నుండి వచ్చిన డాక్టరు పాలకోడేటి సత్యనారాయణ శర్మగారు అధ్యక్షతవహించారు. నర్సాపురం, భీమవరం, తణుకు ప్రాంతాలనుండి రైతు ప్రతినిధులు, అన్ని రాజకీయ పక్షాలవారు హాజరయ్యారు. ప్రభుత్వంచే ఫ్యాక్టరీకి నియమించబడిన స్పెషల్ డిప్యూటీ రిజిస్ట్రారు కూడా హాజరయ్యారు

వాటాల ధనం త్వరితంగా వసూలు చేయాలని తీర్మానించారు. అందుకోసం ఆయా ప్రాంతాలలో సబ్ కమిటీలను ఏర్పాటు చేశారు.

తాయిలాండ్ జాతీయ దినోత్సవాల సందర్భంలో భారత ప్రధాని నెహ్రూ తాయ్ ప్రధానికి శుభసందేశం పంపించారు.

గోస్తనీ నీటి సరఫరా పథకం ఈ ఏడు పూర్తి

నలభైలక్షల గ్యాలన్లవరకు నీరు లభ్యమవుతుందని అంచనా

విశాఖపట్నం, జూన్ 23

గోస్తనీ నది నీటి సరఫరా పథకం ఈ సంవత్సరాంతానికి పూర్తి అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఒక కోటి, 15 లక్షల రూపాయలను అప్పుగా ఇచ్చింది:

ప్రస్తుతం విశాఖపట్నం, వాల్తేరులకు రోజూ పది లక్షల గ్యాలన్ల నీరు సరఫరా అవుతున్నప్పటికీ చాలడం లేదు. అందువల్ల గోస్తనీ నదినుండి విశాఖపట్నానికి అదనంగా 23 మైళ్ళ పొడుగుతో "పైప్ లైన్" వేయాలనుకొన్నారు

ఇలా జరిగితే నీటిసరఫరా రోజుకు పదిలక్షల గ్యాలన్లనుండి నలభైలక్షల గ్యాలన్లవరకు పెరుగుతుంది కాల్‌టెక్స్ నూనెశుద్ధి కర్మాగారం, విశాఖపట్నం మునిసిపాలిటీ తదితర సంస్థలకు కావలసినంత నీరు లభ్యమవుతుంది.

కాల్‌టెక్స్‌నూనెశుద్ధి కర్మాగారానికి రోజుకు నుమారు ఏడులక్షల గ్యాలన్లనీరు అవసరం. నూతనపథకం కింద లభ్యం కాబోయే నీటిలో ఇది నాలుగవవంతు అవుతుంది.

ఊరకే చెయ్యకపోతే ఉద్యోగానికి స్వస్తి

విజయనగరం బిస్కట్ ఫ్యాక్టరీ యజమానిచర్య

విజయనగరం, జూన్ 20

విజయనగరంలో వున్న గోల్డెన్ బిస్కట్ ఫ్యాక్టరీలో సుమారు 50 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి పనికంటలు చట్టం ప్రకారం అమలుపర్చడంలేదు. పని వేళ దాటినప్పటికీ వారిచే యజమాని పనిచేయించుకొంటున్నాడు. అదనంగా పనివారికి డబ్బుయిచ్చే అలవాటు లేదు

ఈనెల 18 వ తేదీ సాయంకాలం 6 గంటలకు పనివారు వేళ ప్రకారం ముగించి యింటికి పోవడానికి సిద్ధపడ్డారు అప్పుడు శ్రీ రంగుభక్తి అప్పలనాయుడు అనే కార్మికుని యింకా పని చెయ్యవలసిందని యజమాని కోరాడు. "ఓవర్ టైము"నకు డబ్బుయిచ్చే అలవాటు లేనందువల్ల అతడు అందుకు నిరాకరించాడు అతనిని పనిలోకి రావద్దని యజమాని చెప్పాడు. మరునాడు అతడు పనిలోకి పోబడగా, బలవంతాన బైటకు పంపివేశాడు తక్కిన పనివారు యిదేమి అన్యాయమని అడిగితే, మీరు కూడ బైటకు పొండని వారందరిని బైటకు పంపివేశాడు.

కార్మికులు తమ యూనియన్ ద్వారా స్థానికి లేబరు యినస్పెక్టరుగారికి యీ అన్యాయాన్ని గురించి చెప్పుకొన్నారు. ఇంకా తగవు పరిష్కారం కాలేదు

ఒక నెలవరకు మాత్రమే ఆగ్రంపు ధరలు వెల్లడి

అల్మరా అలారం		13/-
గ్రామము		15/-
పాకెట్ వాచి		8/-

నెం 101 సైజు 91 — పాకెట్ వాచ్
15 జ్యూయెల్స్ 36/-
17 40/-
21 50/-

నెం 102 సైజు 91 — రౌండ్ గోల్డ్
8 జ్యూయెల్స్ 18/-
15 26/-
17 37/-

నెం 103 సైజు 71 — రౌండ్ గోల్డ్
8 జ్యూయెల్స్ 28/-
15 33/-
18 జ్యూయెల్స్ 35/-

SISTA WATCH CO.
POST BOX 2508, BOMBAY-2

సంపాదకలేఖ

వైరాలో నివేశనస్థలాలపై శిస్తులు

మహాశయా!

మధిర తాలూకా వైరా గ్రామం నిర్మించి దాదాపు 30 సంవత్సరములు కావస్తోంది కాని యీ గ్రామాన్ని ఇంత వరకు ప్రభుత్వం గ్రామ కంఠరీ క్రింద చేర్చలేదు ఫలితంగా ఇళ్లస్థలాలకు శిస్తు వసూలు చేయలేదు. నిజాంప్రభుత్వశాలనులో ఇక్కడి ప్రజలు గ్రామ కంఠం క్రింద చేర్చమని మహజర్లు ద్వారా అనేక పర్యాయములు విజ్ఞప్తి చేసుకున్నారు. కాని అప్పటి ప్రభుత్వం ఆలోచించకపోగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆలోచించకుండా అన్యాయంగా శిస్తులు అంటగట్టుటకుతున్నది. రెండు సంవత్సరములనుండి ఇక్కడి ప్రజలు ఆందోళన చేయగా క్రిందటి సంవత్సరం ప్రభుత్వం శిస్తులు వసూలు చేయలేదు. కాని యీ సంవత్సరం మరల శిస్తులు కట్టమని గ్రామాధికారులు వత్తిడి చేస్తున్నారు కనుక పై అధికారులు వెంటనే విచారించి ఇండ్లస్థలాల శిస్తు వసూళ్ళు ఆపుచేయించాలని కోరుతున్నాను

ఇట్లు,

శాఖమూరి సీతారామయ్య,

మధిరతాలూకా, వైరా,

రేంజిలోని చోయికరవలసేగుట్ట ఇప్పటికీ నిదర్శనంగా నిలిచివుంది ఏపుగా చెట్లుపెరిగిన ఈ ప్రాంతంలో ప్రస్తుతము వాసాలకుమినహా పనికిరాచ్చే కలప అంటూలేదు ఈ కలపనంతా ఈ గుట్టపానుకొనిఉన్న పూచికగుట్ట ప్రాంతం ద్వారా మైలవరం జమీందారు తరలించుకొని వెళ్ళినట్లు చెప్పబడుతోంది. పక్షపాతరహితంగా విచారించే వారుడంటూ ఉంటే తగిన సాక్ష్యాధారాలతో ఈ విషయం రుజువుకావలదని ఇచ్చటి ప్రజలు విశ్వసిస్తున్నారు.

(వి. వి.)

రేడియో

జూన్ 27 బుధ॥

విజయవాడ (357.1 మీటర్లలో) ఉదయం :	మద్రాసు వి. (211.3 మీటర్లలో) ఉదయం	హైద్రాబాద్ (411.0 మీటర్లలో) ఉదయం
6-50 స్వాగతము;	6-50 స్వాగతము,	6-50 సుప్రభాత్;
6-55 ప్రసారవిశేషాలు;	7-0 తెలుగున వార్తలు;	7-0 తెలుగున వార్తలు;
7-0 తెలుగున వార్తలు,	7-15 ఉదయగానము,	7-15 కార్యక్రమవివరణ
7-15 గానసుధ,	7-30 వీణ,	7-45 కన్నడ వార్తలు;
7-30 మద్రాసువరలె,	8-0 ఆంగ్లమున వార్తలు,	8-0 ఆంగ్లమున వార్తలు,
8-0 ఆంగ్లమున వార్తలు,	8-15 హిందీలో వార్తలు	8-15 హిందీలో వార్తలు
1-0 వాద్యసంగీతం,	8-30 అమానుల్లాఖాన్,	8-30 అమానుల్లాఖాన్,
1-30 ఫిల్మ్‌గీతాలు	12-30 సుగమసంగీత్,	12-30 సుగమసంగీత్,
1-40 హిందీలో వార్తలు	12-50 మ. వార్తలు,	12-50 మ. వార్తలు,
1-50 తెలుగున వార్తలు	1-0 భజలేం,	1-0 భజలేం,
5-30 సరస్వతుల వెంకట్రావు,	1-10 గానమంజరి,	1-10 గానమంజరి,
5-45 సంగీతశిక్షణ,	1-30 ఆంగ్లమునవార్తలు	1-50 తెలుగున వార్తలు
6-0 స్థానిక ప్రకటనలు,	1-40 గానమంజరి,	5-30 గీతావళి,
6-5

తాతా కంపెనీకి ప్రపంచ బ్యాంకుచే ఏడున్నర కోట్ల డాలర్ల అప్పు

ఒప్పందంపై వచ్చే వారంలో సంతకాలు

బొంబాయి, జూన్ 24

తాతా ఇనుము ఉక్కు కంపెనీకి ప్రపంచ బ్యాంకు 7 కోట్ల 50 లక్షల డాలర్లు అప్పుగా యివ్వడానికి చేసుకున్న ఒప్పందంపై వచ్చేవారం సంతకాలు జరుగుతాయని కంపెనీ ఉపాధ్యక్షుడు శ్రీ జె డి చోక్సీ నేడు తెలియజేశారు.

శ్రీ చోక్సీ రెండు నెలలుగా అమెరికాలో ఉన్నారు. ఈ అప్పు గురించిన చరితల రుది సంభాషణలు జరిపారు.

ఒక ప్రైవేటు సంస్థకు ప్రపంచ బ్యాంకు పరిశ్రమలకుగాను యింత పెద్దమొత్తం ఎప్పుడూ ఇవ్వలేదు. భారత ప్రభుత్వం హామీ యిచ్చిన ఈ అప్పును తాతాకంపెనీ 15 సంవత్సరాల్లో తీరుస్తుంది.

ఏడాదికి 10 లక్షల టన్నులబదులు 20 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయడానికి కావలసిన యంత్రాలను తాతా కంపెనీకి (జెమ్‌షెడ్‌పూర్ ఉక్కు ఫ్యాక్టరీకి) కొనే నిమిత్తం విదేశమారకం ఈ అప్పుద్వారా లభిస్తుంది.

ఈ అప్పులపై తాతా కంపెనీ మాటికి 4½ చొప్పున వడ్డీ చెల్లిస్తుంది వసూలయ్యే వాయిదాలలో దీనిని తీర్చవచ్చును. మొదటి వాయిదా 1959-60లో ఒప్పందం జరిగిన మూడు సంవత్సరాల అనంతరం చెల్లించాలి.

శ్రీ చోక్సీ అమెరికాలో ఉన్నప్పుడు కొన్ని పెద్ద బ్యాంకులవారితో కూడా మాట్లాడగా మూడు బ్యాంకుల వారు మొదటి సంవత్సరం తాతా కంపెనీ చెల్లించవలసిన అప్పు భాగాన్ని మాటికి 4½ వడ్డీపై తాము భరిస్తామని అన్నారట. అంటే తాతా కంపెనీకి మాటికి ½ వడ్డీ తగ్గుతుందన్న మాట.

రుమేనియాలో టిటోకు ఘనమైన స్వాగతం

బుఖారెస్టు, జూన్ 24

సోవియట్ నుండి, స్వదేశం తిరిగి పోతూ యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నేడు భార్యా సమేతంగా రుమేనియా రాజధాని బుఖారెస్టు వచ్చారు.

రుమేనియా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి జార్జియు డెజ్, రుమేనియా ప్రధాని చివు స్టోయిన్స్, తదితర నాయకులూ టిటో దంపతులకు రైల్వే స్టేషన్‌లో ఘనమైన స్వాగతమిచ్చారు ముందుగా జార్జియు డెజ్ టిటోకు ఎదురేగి ఆప్యాయంగా కరచాలనం చేశారు

ఆయన గౌరవార్థం స్టేషన్‌లో ఎర్రతివాసీలు పరిచారు ఉభయదేశాల పతాకాలతోనూ, పూలమొక్కలతోనూ స్టేషనును మనోహరంగా అలంకరించారు

టిటోకు స్వాగత మిచ్చేందుకు వచ్చిన వారిలో రుమేనియాలోని బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ మాక్ డెర్మాట్ కూడా ఉన్నారు.

టిటో సైనికవందనం స్వీకరించిన తరువాత, ముచ్చటగా ముప్తాబయిన బాల బాలికలు కొందరు ఆయనకు, ఆయన భార్యకు పూలగుత్తులను సమర్పించారు

అనంతరం టిటో మైక్రోఫోన్‌లో మాట్లాడుతూ, రుమేనియాకు తనరాక ఉభయ దేశాల ప్రజల మధ్యనున్న పరస్పర స్నేహభావాలకు నిదర్శన మన్నారు. "నిన్న మొన్నటి వివాదాలను అంతరం మరచిపోవాలనే ఆశిస్తున్నాను" అని అన్నారు.

(ఎనిమిదేళ్ళక్రితం కామిన్‌ఫారమ్ నుండి యుగోస్లావియాను బహిష్కరిస్తూ జరిగిన నిర్ణయాన్ని రుమేనియా కమ్యూనిస్టుపార్టీ కూడా బలపరిచింది.)

మాస్కోలో తాను సోవియట్ ప్రభుత్వంతోనూ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీతోనూ చేసుకున్న ఒడంబడికల ప్రాముఖ్యతను టిటో కొట్టి చెప్పారు. "ఇలు కంటికే ఇంకా జరగడం ప్రపంచ శాంతికి దోహదకరమని" అన్నారు.

బొంబాయిపై కేంద్రం నిర్ణయం

నాగపూర్ కాంగ్రెసువాదుల అంగీకారం

నాగపూర్, జూన్ 23

నాగపూర్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన జరిగిన ఒక కాంగ్రెసు కార్యకర్తల మహాసభ, బొంబాయిపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదిస్తూ తీర్మానించింది

నాగపూర్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులైన శ్రీ యం డి తుంపల్లివార్ సభకు అధ్యక్షత వహించారు బొంబాయిపై కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెసు వాదులంతా ఆమోదించి, దానిని అమలు జరుపుటలో సహకరించాలని ఒక అధికార తీర్మానం ప్రతిపాదించ బడ్డది.

ఆతీర్మానానికి, శ్రీ ఆర్. కె పాటిల్ ఒక సవరణను ప్రవేశపెట్టారు 'బొంబాయిపై కేంద్రం నిర్ణయం కొందరికి చాలా బాధాకరంగా ఉన్నది' అని ఆయన సవరణ

పాటిల్ ప్రసంగిస్తుండగా అల్లరి ప్రారంభమైంది. తత్ఫలితంగా ఆయన మాట్లాడలేక విరమించుకున్నాడు ఆయన సవరణ వీగిపోయింది

పిమ్మట అధికార తీర్మానం ప్యాసయింది.

ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణం

ఒప్పందాలు కుదుర్చుకోడానికి భారత ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, జూన్ 24

ఉక్కు ఫ్యాక్టరీల గురించినఒప్పందాలను కుదుర్చుకునే నిమిత్తం కేంద్ర ప్రభుత్వ ఉక్కు, యినుము ఉత్పత్తి శాఖ కార్యదర్శి శ్రీ భూతలింగం నాయకత్వం క్రింద ఒక అధికార ప్రతినిధివర్గం నేడుదయం యూరప్ బయలుదేరి వెళ్ళింది

ప్రతినిధివర్గంవారు ముందుజర్మనీ వెళ్ళి వివిధ సంస్థలతో కంట్రాక్టులు కుదుర్చుకుంటారు ఈ సంస్థలు రూర్కెలా ఫ్యాక్టరీకి కావలసిన యంత్రాలను సరఫరా చేయడానికి అంగీకరించాయి.

జర్మనీ నుంచి ప్రతినిధివర్గం లండను వెడుతుంది దుర్గాపూర్‌లో నిర్మించ తలపెట్టిన ఫ్యాక్టరీ గురించిన ఒప్పందాన్ని ఒక బ్రిటిష్ కంపెనీతో కుదుర్చుకోవాలని ఉంది.

యూరప్‌లోని మరికొన్ని దేశాలనుకూడా సందర్శించి ఆదేశాలనుండి సాంకేతిక సహాయాన్ని, కొన్ని ప్రత్యేకయంత్రాలను తీసుకోడానికి సంప్రదింపులు జరుపుతారు.

"గతి తప్పిన తుపాకి గుండు"

డల్లెస్‌పై అమెరికా కార్మిక నాయకుని విమర్శ

మినియాపోలిస్, జూన్ 23

"అతిదూరంపోగల గతి తప్పిన తుపాకిగుండు" అని నేడు అమెరికా కార్మిక నాయకుడు వాల్టర్ లూథర్ అమెరికా విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్‌ను వర్ణించారు.

డెమోక్రటిక్ వ్యవసాయ కార్మిక పార్టీ సదస్సులో మాట్లాడుతూ ఐసెన్‌హోవర్ పాలనలో విదేశాంగ విధానం పట్టి గందరగోళంగా, పరస్పర విరుద్ధంగా నడుస్తుందని లూథర్ అన్నారు దేశం అంతటా శాంతి, సమృద్ధులకోసం ఆందోళన సాగుతూందని ఆయన అన్నారు.

అమెరికా ప్రజాతంత్ర వాదులకు, అమెరికా కార్యవిధానాలకూ మధ్య ఎంతో వైరుధ్యం కనబడుతూందనీ డెమోక్రట్లు ప్రజాతంత్ర హక్కులను రక్షించ పూనుకోవడం అవసరమనీ ఆయన చెప్పారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారం

యుద్ధవిరమణ శ్రేణి ప్రాతిపదికకు మహమ్మదలీ ప్రాతికూల్యం

లండన్, జూన్ 24

కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశంజరిగే సందర్భంలో కాశ్మీర్ సమస్యపై ఇష్టాగోష్ఠిగా చర్చలు జరగవచ్చునని పాక్ ప్రధాని మహమ్మదలీ నేడిక్కడ అన్నారు

లండన్ చేరగానే ఆయన విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ, ప్రధాని నెహ్రూతోనూ, కాశ్మీర్ సమస్యలో ఆసక్తిగల ఇతర కామన్వెల్తు ప్రధాన మంత్రులతోనూ, ఈ సమస్యపై చర్చలు జరపగలనని ఆశిస్తున్నానన్నారు.

కాశ్మీర్‌ని బ్రిగానిస్, కృశ్చేవ్‌లు సందర్శించడంవల్ల ఎట్టి ఫలితం కలిగింది అనే ప్రశ్నకు, "వారు చేసిన ప్రకటనలు కాశ్మీర్ సమస్య పరిష్కారానికి తోడ్పడలేదు" అని మహమ్మదలీ జవాబు చెప్పారు.

ప్రస్తుత యుద్ధవిరమణ రేఖనుసరించి, కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలన్న సూచనలపై అభిప్రాయం అడగ్గా, "ఇది పాకిస్తాన్‌కే గాక, కాశ్మీర్ ప్రజలకుకూడా ఆమోదకరం కాదు" అని అన్నారు. విశ్వరాజ్య సమితి తీర్మానానికి అనుగుణంగా కాశ్మీర్ భవితవ్య నిర్ణయానికి ప్లెబిసైట్ జరగాలని వారు కోరుతున్నారన్నారు.

తన అనారోగ్యంవల్ల చైనా వెళ్ళలేకపోయానని, బహుశా సెప్టెంబరులో అక్కడికి వెళ్ళవచ్చునని మహమ్మదలీ చెప్పారు

పాకిస్తాన్ సోవియట్ యూనియన్‌ల మధ్య ప్రస్తుతం వాణిజ్య సంప్రదింపులు సాగుతున్నవని, అతి త్వరలో జయప్రదంగా ముగియవచ్చునని అన్నారు.

మలబారు నుంచి ప్రభుత్వాస్తుల తరలింపు

మద్రాసుప్రభుత్వ చర్యలపై కేంద్రానికి శ్రీ గోపాలన్ ఫిర్యాదు

త్రివేండ్రం, జూన్ 24

రాష్ట్ర పునర్నిర్మాణం దృష్ట్యా మద్రాసు ప్రభుత్వం కేరళకు సంబంధించిన భాగంలోని అడవుల్ని కొట్టివేసి, ఏనుగల్ని మార్చివేసి వస్తువు కలిగిస్తూందనీ, ఈ చర్యలను నిలిపించవలసిందనీ లోక్‌సభలో కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ కేంద్ర మంత్రి శ్రీ అబుల్ కలాం ఆజాద్‌కు నేడు తంతిపంపారు

కోయంబత్తూరు జిల్లాకు చెందిన కేరళ ప్రాంతంలోని 600 ఎకరాల రిజర్వు అడవిలో 8 కోట్ల ఖరీదుచేసే టేకుతోటను లేకగా పుండగానే మద్రాసు ప్రభుత్వం కొట్టించివేస్తూందని శ్రీ గోపాలన్ కేంద్రానికి ఒక తంతి పంపడం, ఆ ఆరోపణ నిజమైతే దక్షిణం శేషపోతే దేశం బాగుపడడంకన్న అని ఆయనఅన్నారు.

కామన్వెల్తు సభలో చర్చకురాగల అంశాలు

కమ్యూనిస్టుదేశాలతో సంబంధాలుకూడా ఒక అంశమట

లండన్, జూన్ 24

బుధవారంనుండి పదిరోజులపాటు లండన్‌లో కామన్వెల్తు ప్రధానుల సమావేశం జరుగుతుంది

కామన్వెల్తులోకి కొత్త దేశాలను చేర్చుకోవడం ఆదేశాలమధ్య కామన్వెల్తు దేశాలతో సంబంధాలు, మలేరియా నిర్మూలన, ఆఫ్రికా ప్రాంతపు ఆర్థికవ్యవహారాలు, కామన్వెల్తు రక్షణ, సైప్రస్ సింగపూర్ ఏడెన్‌లాంటి సైనిక ప్రాముఖ్యతగల కలహ సమస్యలకూడా ఈ సమావేశంలో చర్చకు వస్తాయని తెలుస్తుంది.

నిరుడు జనవరిలో కామన్వెల్తు ప్రధానుల సమావేశం జరిగిన తరువాత యీరోజుగా మలయా, పశ్చిమ ఆఫ్రికాలోని గోల్డ్‌కోస్టు, కామన్వెల్త్ ఫెడరేషన్‌లు స్వపరిపాలనను పొందాయనీ, వచ్చే సంవత్సరం ఆగస్టులోగా కామన్వెల్తు పరిధిలో పూర్తి స్వాతంత్ర్యం ఇచ్చి కామన్వెల్తులో చేర్చుకుంటానని మలయా కు బ్రిటిష్ వాగ్దానం చేసిందనీ బ్రిటిషు వర్గాలు అంటున్నారు.

ఇంకా తన అధీన దేశాలుగాఉన్న వాటిని స్వపరిపాలక వ్యవస్థకు ఎంత వరకు తానుసిద్ధంచేకింది, వీటిలోకొన్నిటికి కామన్వెల్తు సభ్యత్వాన్ని ఎప్పుడు కలిగేదీ ఈ సమావేశంలో బ్రిటిష్ తక్కిన దేశాల ప్రధానులకు తెలుపుతుందట

సైప్రస్ సమస్య చర్చకు వచ్చేటప్పుడు, భారత ప్రధాని నెహ్రూతో మొన్న గ్రీక్ ప్రధాని విదేశాంగ మంత్రులనుండి తాను తెలుసుకున్న వివరాన్ని బ్రిటిష్ ప్రధాని ఈడెన్‌కి తెలియజేస్తారని అనుకుంటున్నారు.

సింగపూరు స్వాతంత్ర్యం విషయమై ఇటీవల లండన్‌లో జరిగిన సంప్రతింపులు విఫలమవడం గురించి తమ వాదననుకూడా బ్రిటిష్‌వారు ఈ సమావేశం ముందుంచుతారట.

లంక విషయంకూడా చర్చకు వస్తుందని తెలుస్తూంది. లంక రిపబ్లిక్ అవుతుందనీ, అప్పుడు కామన్వెల్తులోనే ఉండడమో విడిపోవడమో నిర్ణయించుకొనే హక్కును పూర్తిగా లంకకే వదలాలని లంక ప్రధాని ఎండార్గ కామన్వెల్తు ఈ సమావేశంలో కోరతాడనీ అనుకుంటున్నారు.

అటంబాంబుపాటవపరీక్ష

శ్రీ రాజగోపాలాచారి నిరసన

మద్రాసు, జూన్ 24

ప్రపంచ ప్రజల నిరసనను కూడా లెక్కచేయకుండా అటంబాంబు పాటవ పరీక్షలను పాల్గొన్న రష్యా, అమెరికా, బ్రిటన్లు ఒక కుట్ర పన్నుతున్నాయనీ తటస్థ దేశాలకు నాయకత్వం వహిస్తున్న భారత దేశం ఆ సవాలును ఎదుర్కోవాలనీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు అన్నారు

ఇక్కడ భర్కర్ బాపా విద్యాలయంలో జాతీయ యువకుల సాంస్కృతికి సమ్మేళనంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు

అణ్వాయుధాలను సంగ్రహించాలనే ఈ పిల్చిరల్ల కొనసుకు ప్రపంచానికి ప్రమాదం ఏర్పడకతప్పదు అందు కనిదాన్ని మానవజాతికి చేసే ఒక పోరాటంగా భావించాలి. ఆ పోరాటానికి తక్షణమే ప్రతిక్రియ చేయవలసిన అవసరం వుంది.

ప్రజలంతా ఈ విషయాన్ని గురించి జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం వుంది ఈ పాటవ పరీక్షలను వెంటనే ఆపించేటట్లు విశ్వరాజ్య సమితిమీద ఒత్తిడి తేవాలసి వుంది.

ఈ పాటవ పరీక్షలవల్ల గాలి నీరూ విషపూరిత మౌతాయనీ, కాని అవి మానవజాతి కంతటికీ ఎంతో అరిష్ట దాయకంఅనీ ప్రపంచంలోని విజ్ఞాన వేత్తలంతా ప్రకటనలు చేశారు

తర్వాత ఆయన అధునిక సమాజం ఎలాగ క్లిష్టతరమౌతూవచ్చిందో వివరంగా వివరించారు. మున్ముందు దేశ పరిపాలనా బాధ్యతను విద్యావంతులూ ప్రపంచ వ్యవహారజ్ఞులూ గైకొనవలసి వుంటుందన్నారు

బ్రిటిష్ వారినుంచి అధికారాన్ని అప్పగించేటట్టుకొన్న వారికి అధునిక పరిపాలనకు వుండవలసిన నైపుణి లేనిమాట నిజమే ఇకముందైనా పరిపాలనా దక్షులు లేకపోతే దేశం బాగుపడడంకన్న అని ఆయనఅన్నారు.

అగ్నేయాసియా కూటమి రద్దుకు ప్రయత్నించాలి

బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రముఖుని విజ్ఞప్తి

మాంచెస్టర్, జూన్ 23

అగ్నేయాసియా కూటమిని రద్దు చేయించడానికి ప్రయత్నించాలని, బ్రిటిష్ పార్లమెంటులో లేబర్‌పార్టీ సభ్యుడు హెరాల్డ్ వేసిన బ్రిటిష్ విజ్ఞప్తిచేశారు పుండుమీద కారం రాసే పద్ధతిలో వున్న ఈ అగ్నేయాసియాకూటమిని తొలగించి, దాని స్థానంలో ఇండియా, చైనా, జపాన్‌లలో కూడిన పసిఫిక్ వ్యవస్థను నిర్మించాలని ఆయన సూచించారు.

"మాంచెస్టర్ గార్డియన్" పత్రికలో ఆయనరాసిన లేఖరాస్తూ, ఆసియాలో పెల్లుబుకుతున్న సమైక్యతాన్ని, కమ్యూనిజంగా చిత్రించే ధోరణిని విమర్శించారు. పసిఫిక్ మహాసముద్రాన్ని హైడ్రోజన్ బాంబులుపేల్చే పరమ్సగా పాశ్చాత్య రాజ్యాలజాబితా చూచినంతకాలం, ఆసియా ప్రజల అభిమానాన్ని వారు చూరగొనలేరన్నారు.

"ప్రపంచంలో ముప్పాతికభాగం ప్రజలు ప్రపంచ ఆదాయంలో కేవలం తక్కువ సంపాదించే టంతకాలం ప్రపంచంలో ఈ స్థితి రక్షించబడదు ఆసియాలో ఇట్టంటబచ్చినట్లు సైనిక సంధులు చేసుకోడం తీసికి తరుణోపాయంకాదు.

"బాండుంగ్ మహాసభ అర్ధప్రపంచ ప్రతినిధులను దగ్గరికి చేర్చింది ఆ దేశాలన్నీ ఇదివరలో బలసలుగా వుండేవి. ఇది రాజకీయాలలో నూతనాధ్యాయం

"నెహ్రూ చెప్పినట్లుగా తటస్థ విధానం కమ్యూనిజంకన్నా నికృష్టమైనది. ఆసియావారి అభిప్రాయం ఇక

"ఆసియాలో మూడు విప్లవాలు సమ్మిళిత మవుతున్నాయి. స్వయం నిర్ణయాధికారంకోసం జరిగే విప్లవం, ఆకలి మంటలకు వ్యతిరేకంగా సాగే విప్లవం, జాతీయ ఆత్మగౌరవంకోసం సాగే విప్లవం - ఇవి, ఇతరులు తమను కించపరిచితే సహించలేని పద్ధతిలో వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ మనం దీన్నంతా కమ్యూనిజం ముద్ర వేసి ఈసడించుకుంటున్నాం."

అంతర్యుద్ధ విరమణకు బర్మా బౌద్ధభిక్షుల విజ్ఞప్తి

రంగూన్, జూన్ 24

పరస్పర యుద్ధచర్యలను తక్షణం విరమించుకోవలసిందిగా బర్మా ప్రభుత్వాన్నీ, విప్లవకారుల్నీ కోరుతూ రంగూన్‌లోనూ, పరిసరాల్లోనూ ఉన్న 175 బౌద్ధ సంఘారామాల్లోని బౌద్ధ భిక్షువులూ, బౌద్ధ మతావలంబులూ నేడొక విజ్ఞప్తిని ప్రకటించారు.

బర్మా మాజీ ప్రధానియూనూ 49 వ జన్మదినోత్సవం సందర్భంలో వీరీ విజ్ఞప్తి చేశారు.

ఉభయ పక్షాలవారూ ఒకరినొకరు సోదరులుగా గుర్తించి, పరస్పర గౌరవ సుహృద్భావాలతో శాంతి సంప్రతింపులు ప్రారంభించవలసిందిగా ఈ విజ్ఞప్తిలో కోరారు.

సైప్రస్ ప్రజల స్వయం నిర్ణయాధికారం

ఇండోనేషియా సమర్థన

జకార్తా, జూన్ 23

ఇండోనేషియా పార్లమెంటు విదేశీ వ్యవహారాల సంఘాధ్యక్షులు శ్రీమతి సుమనీ పర్లాబుంటారో నేడు ప్రసంగిస్తూ, సైప్రస్ ప్రజల స్వయం నిర్ణయ హక్కును సమర్థించడం ఇండోనేషియా కర్తవ్యం అన్నారు.

సైప్రస్ సమస్య మీద ఇండోనేషియా రాజకీయ కార్యక్రమం చేసిన మొట్ట మొదటి వ్యాఖ్య ఇది.

బీహారు వరదల ఉధృతం

పాట్నా, జూన్ 24

గత 56 గంటలలోనూ కురిసిన వర్షంయూలంగా ఇక్కడ నీరుహరణ, గండకి నదులలో నీటిమట్టం పదకొండు అంగుళాలు పెరిగింది దీనివల్ల చాంపారన్ జిల్లాలో సుమారు మూడువందల చదరపు మైళ్ళ మేర జలమయమై పోయింది.

వరదనీటిలో సుమారు వంద పశువులు కొట్టుకొని పోయాయి రేపల్ల ఎకరాల మొక్కజొన్న చేలు ధ్వంసమయ్యాయి

కొన్ని కోడలకు గండ్లుపడ్డంతోటలు గాకపోకలు స్తంభించిపోయాయి చేలాది ప్రజలు గొడ్డుగోదా తోలుకొని మిట్ట ప్రదేశాలకు చేరుకొంటున్నారు

గత 72 గంటలలోగా వర్షాలు ఎడతెగకుండా కురుస్తున్నాయి దీనితో సమస్తిపూర్‌లో బడికండకి నీటిమట్టం మూడడుగులు పెరిగింది కిరకట్టలు ఒకటి రెండుచోట్ల కడలే ప్రమాదం కనిపిస్తోంది. అందుకని సమస్తిపుర ప్రజలంతా అరచేత ప్రాణాలు పెట్టుకొని వున్నారు.

పూర్ణియా జిల్లాలో కూడా పొలాల్లో నీళ్లు నిలవడంవల్ల పంటలు కుళ్ళిపోయాయి. అక్కడక్కడ ఇళ్లు కూలిపోతున్నాయి

కోసీనది పొంగడంవల్ల రైలుమార్గాలకు కొన్నిచోట్ల ప్రమాదం ఏర్పడింది, అందుకని రైళ్ళ రాకపోకలను నిలిపివేశారు.

ముజఫర్‌పూర్ జిల్లాలో వరద బాధితులకు ప్రభుత్వం 45 లక్షల రూపాయలు మంజూరు చేసింది రెండువేల పైచిలుకు బోట్లు మీద ఆహార పదార్థాలను వేసుకొని వరద బాధితులకు సహాయం అందిస్తున్నారు

మత సంస్థల్లో చేరరాదని కర్నూలు ముస్లింల తీర్మానం

కర్నూలు, జూన్ 24

ముస్లింలీగులాంటి మతసంస్థలలో చేరడం ముస్లింల అభివృద్ధికే అటంకం అని ఇక్కడ ముస్లిం లంతా ఒక తీర్మానం చేశారు.

శుక్రవారం ప్రార్థనల అనంతరం వారంతా సమావేశమైనప్పుడు ఆంధ్ర రాష్ట్ర జమయతుల్ ఉలేమాసంఘాధ్యక్షుడు మౌలానా బియాబానీ యీ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

దక్షిణభారత ముస్లింల సదస్సును ఏర్పరచాలని అల్లా పిచ్చెలాంటి జాతీయముస్లింలు చేసిన సూచనకు వీరు స్వాగతం ఇచ్చారు. ఈ సదస్సు బెంగుళూరులో జరుగుతుంది.

ప్రాంతీయ వ్యవస్థపై తీవ్ర ఖండనలు

మహాపంజాబు సమితి సమావేశంలో విమర్శ

కర్నాల్, జూన్ 24

పంజాబు పునర్నిర్మాణంలో ప్రాంతీయ వ్యవస్థను పాటించబోతున్నందుకై నేడు జరిగిన మహాపంజాబు సమితి సమావేశంలో ఉపన్యాసకులు తీవ్రంగా విమర్శించారు.

రాజస్థాన్ జనసంఘం నాయకుడూ, రాజస్థాన్ రాష్ట్రశాసనసభ ప్రతిపక్ష నాయకుడూ అయిన శ్రీ భైరాన్‌సింగ్ ఈ సమావేశాన్ని ప్రారంభించారు ఆల్వార్ సంస్థాన మాజీ ప్రధాని శ్రీ దిలాన్ అలక్ ధారీ సభాధ్యక్షత వహించారు.

నెహ్రూ ప్రకటనకు విదర్భ కాంగ్రెసు సమ్మతి

అకోలా, జూన్ 24

బొంబాయిని అయిదు సంవత్సరాలపాటు కేంద్ర పరిపాలిత ప్రాంతంగా ఉంచాలని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను నిస్సంకోచంగా బలపరుస్తూ విదర్భ ప్రదేశ్ కాంగ్రెసు ఏకగ్రీవంగా నేడు తీర్మానం చేసింది

కమ్యూనిస్టుపార్టీపై శ్రీ కందూభాయ్ విసుళ్లు

భువనేశ్వర్, జూన్ 24

కేంద్ర కార్మికమంత్రి శ్రీ కందూభాయ్ నేలాయి నేడిక్కడ భారత జాతీయ కాంగ్రెసు ఆరవ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీని నిందించారు

సమావేశానికి తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కక్కన్ అధ్యక్షత వహించారు, అధికారులూ, అనధికారులూ పలువురు మహాసభకు వచ్చారు.

ద్వితీయ ప్రణాళిక కాలంలో కార్మికుల శ్రేయస్సుకోసం అనేక పథకాలు తయారయ్యాయనీ కార్మికులు ఎట్టిపరిస్థితిలోను విశ్వంగావుండి అహింసా మార్గాన్ని అనుసరించాలనీ ఆయన చెప్పారు

తర్వాత ఆయన కమ్యూనిస్టుపార్టీ మీద విమర్శ ప్రారంభించారు ఒక శతాబ్దంక్రిందటి కమ్యూనిస్టులు అనుసరించే పద్ధతులనే వారు నేటికీ పట్టుకొని పాకులాడుతున్నారన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ ఆశయాలూ, సిద్ధాంతాలూ దేశంలో ఉత్తర కార్మికోద్యమం పెంపొందడానికి తోడ్పడజాలవన్నారు. వారి విప్లవ కార్యక్రమాలను ఆయన నిరసించారు. వారి మాటలకు చెవి ఒగ్గరాదని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు

మాస్కోలో ప్రస్తుత జాయకుల స్టాలిన్ పద్ధతులను తిరస్కరించడంతో భారత కమ్యూనిస్టులు దిక్కుతోచక అయోమయావస్థలో పడ్డారన్నారు.

భారతకమ్యూనిస్టుపార్టీ స్తంభాలు అల్లాడుతున్నాయన్నారు. తమ తమ పద్ధతులను పరిత్యజించి ద్వితీయ ప్రణాళిక విజయానికి తోడ్పడవలసిందని ఆయన కొనసు విజ్ఞప్తిచేశారు.

మైసూరులో ఆహార క్లిష్టత

కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని అజిత ప్రసాదజైన్ ప్రకటన

మైసూరు, జూన్ 23

మైసూరులోని అకాళపీడిత ప్రాంతాలలో ఆహార ధాన్యాలను సప్లయి చేసేందు కయ్యే ఖర్చులో సగభాగాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ అజిత ప్రసాదజైన్ నేడిక్కడ తెలియజేశారు.

మైసూరులోని కేంద్రప్రభుత్వ గోదాములలోని 30 వేల టన్నుల ధాన్యాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే విడుదల చేస్తుందని కూడా ఆయన అన్నారు ఇదిగాక 5 వేల టన్నుల అమెరికా గోధుమపిండాలను పంపుతామని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న పంచదార ధరను అదుపులో పెట్టడానికి దక్షిణాదిన పంచదారను ఏర్పాటుక కేంద్రంలో నిల్వచేస్తామని కూడా ఆయన అన్నారు.

పంజాబ్ పునర్నిర్మాణ పథకం పట్ల నిరసనగా నిరాహార వ్రతం పూనిన మహాపంజాబ్ సంఘటన అధ్యక్షుడు డాక్టర్ శాంతిరణశర్మ దీక్ష విరమించారు.

బందరు రేవు భవిష్యదభివృద్ధికి అవకాశాలు

ఎగుమతి, దిగుమతుల డిప్యూటీ కంట్రోలరు వివరణ

మచిలీపట్నం, జూన్ 24

బందరు రేవుకు మంచి భవిష్యత్తు ఉందని, హార్బర్ ప్రాంతంలో చాలా మేలురకం మడి యినుము దొరుకుతుంది గనుక అక్కడకు రైలు మార్గంఉంది గనుక ఎగుమతి చవకు పుష్కలంగా బందరురేవుకు లభ్యమౌతుందని, కేంద్ర ప్రభుత్వ ఎగుమతి దిగుమతి డిప్యూటీ చీఫ్‌కంట్రోలరు శ్రీ శంకర్ నేడిచ్చట అన్నారు. బందరురేవు ఎగుమతి, దిగుమతుల అభివృద్ధికి తాను చేయగల్గినంతా చేస్తానని ఆయనఅన్నారు.

కృష్ణాజిల్లా వాణిజ్య మండలివారి సమావేశంలో శ్రీ శంకర్ మాట్లాడుతూ, విశాఖపట్నం రేవు సహజ సైన రేవు గనుక త్వరితగతిని అది అభివృద్ధి పొందడానికి పాటుపడుతూ ఉందన్నారు.

తారు చెరువు

పబ్లిక్‌వర్క్సుశాఖ నిర్లక్ష్యం

మాచెర్ల, జూన్ 24

మాచెర్ల మండికొండ రోడ్డుకోసం తెచ్చి 7 వ మైలుబద్ద నిలవచేసిన తారు డ్రమ్ములు కారు అక్కడ ప్రమాదకరమైన చెరువు ఏర్పడింది.

బాలగురోజులక్రితం ఒక కొండ ఆ తారు చెరువుమీదికి పడుకొత్తి దానిలో కూరుకుపోయింది. తల కూరుకుపోయి, చెనగభాగం పైకి కనిపిస్తూంటే దానిని తినడానికి ఒకముంగిసకొత్తివచ్చి చిక్కుపడింది దానిని తన్నుకుపోవడానికి చిరుతగా కాలడంలో ఒక గద్ద ఆకాశంలో అరుక్కుపోయింది.

ఈ తారు చెరువుకు చుట్టూ కంచెగాని, కాపలాగాని లేకపోవడంచేత పశువులు కూడా ఈ ప్రమాదానికి గురి అయి చచ్చిపోతున్నాయి.

ఈ విషయం కొన్ని ఆవులు ఆ ప్రక్కన మేస్తూ దానిలో ప్రవేశించాయి వానిలో రెండు ముట్టెకూడా అతుక్కుపోయి చచ్చిపోయాయి.

కొద్దిరోజుల క్రితంకూడా మరో రెండావులు దిగబడ్డాయి కాని పశువులలో బయటకు తీశారు వాని చర్మం పగిలిపోయి బ్రతికకనే తలుస్తున్నారు.

పబ్లిక్‌వర్క్సుశాఖ వెంటనే ఈ ప్రదేశానికి కంచెవేయాలి. (వి వి)

విద్యాలయాల్లో సైనిక శిక్షణ

శరీర వ్యాయామంతో జోడించడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నం

లక్నో, జూన్ 23

ఉత్తర ప్రదేశ్‌లోని విద్యాలయాలలో శరీర వ్యాయామాన్నీ, సైనిక శిక్షణనూ జోడించడానికై రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది

సైనికశిక్షణా, శరీరవ్యాయామమూ విద్యావిధానంలో ఒక భాగం చేయాలని ప్రభుత్వం వుద్దేశం.

ఈ కార్యక్రమం ప్రకారం నేవల్ కేడట్‌కోర్ మరో 3303 మంది విద్యార్థులకు శిక్షణ నిస్తుంది.

20 మంది జిల్లా అగ్గ వైజర్లను ప్రభుత్వం నియమిస్తుంది. వీరు శరీర వ్యాయామ శిక్షకులకు శిక్షణనిస్తారు జిల్లాలలోని వ్యాయామ నిపుణులకూ, ఆటగాండ్రకూ తర్ఫీదు నిస్తారు క్రమంగా వారిసంఖ్య రాష్ట్రంలోని జిల్లాలలో సమంగా 51 కి పెంచబడుతుంది ఈఏడాది ఏభయి హయ్యర్ సెకండరీ పాఠశాలలకు ఆటస్థలాలు చేర్చబడుతాయి.

అలహాబాద్‌లో శ్రీ లక్నో వ్యాయామ శిక్షణాలయం ప్రారంభిస్తారు ఇందులో ఏడాదికి 25 మంది చొప్పున తర్ఫీదు పొందుతారు

భారత్ క్రాస్‌వర్డ్సు

193 వ వార అక్షుడికేషన్ రిజల్టు - 1211122311223112 12

అక్షుడికేషన్ కమిటి - (1) శ్రీ యస్. వెంకోబారావు, డి పి. టి శాఖ, కర్నూలు, (2) శ్రీమతి లేనా, డి. శాఖ, కొచ్చిన్, (3) శ్రీ కె ఆర్ పి సుబ్బిశెట్టియార్, లాండ్‌లాన్డ్, తిరుపూర్ (4) శ్రీ బి. యస్. నాగరాజ్, జర్నలిస్టు, చిక్‌మగళూరు (5) కె శ్రీ సారథి బి ఏ, మద్రాసు-7

191 వార డివిడెండ్లు మొదటి ప్రైజ్ రు 8828/-అ, రెండవ ప్రైజ్ రు. 10